నేటి దినపత్రిక
# సూర్య
శుక్రవారం
5 జనవరి
2024
పేజీలు 16
ప్రకాశం
బాపట్ల




# సమస్యలు పరిష్కరించుకోవటానికి గ్రామ సభలు దోహదపడతాయి

**ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు**



కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామ పంచాయతీ లో జరిగిన గ్రామ సభలో ఆ సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు ,బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు పాల్గొని గ్రామంలోని పలు రకాల సమస్యలు గురించి చర్చించి గ్రామ సచివాలయం ద్వారా అందుతున్న సేవలు గురించి వివరించారు. ఈ సందర్భంగా గ్రామ సభలో ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామంలోని అన్ని సమస్యల పరిస్కరానికి గ్రామసభలు ఉపయోగపడతాయని సభలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామంలోని ప్రతి సమస్యను అతి సులువుగానే కాకుండా ఒక ఛాలెంజ్ లాగా తీసుకొని ప్రజలకు మేలు చేయటంలో గ్రామ సచి వాలయాల పాత్ర అతి కీలకం అని తెలి యజేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్ లో కళ్ళకు శస్త్ర చికిత్స చేయించుకున్న 31మంది గ్రామస్తులకు గౌరవ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న కళ్ళజోడు లను ఎంపీటీసీ తాండ్ర పంపిణీ చేశారు. మార్చి నెలలో గ్రామంలో జరిగే జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ దశ క్యాంప్ ను కూడా గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామస్తులు అందరికీ ఎంపీటీసీ తాండ్ర నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ సభలో సెక్రటరీ పి వెంకటేశ్వరరావు, పంచాయతీ ఐదవ వార్డు మెంబర్ తాండ్ర పద్మావతి, ఎనిమిదవ వార్డు మెంబర్ తాండ్ర సాంబ్రాజ్యం, గ్రామ పెద్దలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సాకేత్- కరిష్మాలను ఆశీర్వదించిన మాజీ సైనికుల సంక్షేమ సంఘం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: నూతన వధూవరులను రాష్ట్ర మరియు బాపట్ల జిల్లా మాజీసైనికుల సంక్షేమ సంఘం పెద్దలు ఆశీర్వదించారు. బాపట్ల జిల్లా బాపట్ల పట్టణం లోని జిబిసి రోడ్డు లో పోలేరమ్మ గుడి వద్ద అశోక కన్వెన్షన్ హాల్ నందు బుధవారం అనగా 03 జనవరి రాత్రి మాజీ సైనికుడు స్టేట్ బ్యాంకు ఉద్యోగి కొమరవోలు సత్య ప్రసాద్ మరియు కొమరవోలు విష్ణు ప్రియ జేష్ఠ పుత్రుడు చిఏ సుబ్రహ్మణ్య ఆర్ణవ సాకేత్ మరియు చిఎలఎఎసౌ కరిష్మా ల వివాహ రిసెప్షన్ కు ఆహ్వానం మేరకు రాష్ట్ర సమీకృత త్రివిధ దళ మాజీ సైనికుల కమిటీ చైర్మన్ రెడ్డి శ్రీనివాస వర ప్రసాద్ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి షేక్ కాలేషా మరియు బాపట్ల జిల్లా మాజీసైనికుల సంక్షేమ సంఘం ముఖ్య కార్యదర్శి థామస్ కోశాధికారి వసంతరావు, ఎంబివి రావు, అసిఫ్, జనార్దన్, కరీముల్లా, సుబ్బారావు, తదితరులు పాల్గొని వధూవరులకు రాధా కృష్ణుల పటమును బహూకరించి వారి దాంపత్య జీవితం అన్యోన్యంగా ఉండాలని పిల్ల పాపలతో ఆనందంగా వర్ధిల్లాలని దీవించారు.

## 425 వ రోజు అన్న క్యాంటీన్



బాపట్లటౌన్,మేజర్‌న్యూస్: స్వర్గీయ నందమూరి తారకరామారావు శత జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పం తో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నిన్న 425 వ రోజు బాపట్ల కు చెందిన నల్లమల్లి నాగ సీతా మహాలక్ష్మి జ్ఞాపకార్థం వారి భర్త కోటేశ్వర రావు సహ కారంతో దాదాపు 320 మంది పేదలకు అన్న వితరణ చేయడం జరిగింది. పేదల ఆకలి తీర్చే ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వామ్యులు అయ్యి తమ సహకారా న్ని అందించిన దాతలకు నరేంద్ర వర్మ ధన్యవాదాలు తెలియజేశారు.

## కనకదుర్గమ్మ గిరి ప్రదక్షిణలు చేసిన సర్పంచ్ వెంకటేశ్వరమ్మ



కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెంమండలం దమ్మన్నవారిపాలెం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో మహిళలు కనకదుర్గమ్మ అమ్మవారి గిరి ప్రదక్షిణ గురువారం ఉదయం చేశారు.శ్రీరామ ఆంజనేయ భక్త బృందం కోలాటం చేస్తూ అమ్మవారి గిరి ప్రదక్షిణ చేసి కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏజీ కాలేజీ నందు భద్రతాపరమైన కౌంటింగ్ సెంటర్ ఏర్పాటుకు పరిశీలన



బాపట్ల,మేజర్‌న్యూస్: ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరించి స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాల్సి ఉందని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా తెలిపారు. స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ సెంటర్ల ఏర్పాటు కొరకు స్థానిక వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని వ్యవసాయ కళాశాల భవనాన్ని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, ఎస్పీ వకుల్ జిందాల్ కలిసి గురువారం పరిశీలించారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో బాపట్ల జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎం, వివిప్యాట్స్, కంట్రోల్ యూనిట్లను పటిష్టంగా భద్రపరచాలని కలెక్టర్ చెప్పారు. ఎన్నికల నిర్వహణ ప్రాంతాలలో ఆయన పర్యటించారు. స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ సెంటర్లకు పటిష్టమైన భద్రత కల్పించాల్సి ఉందన్నారు. నిబంధనల మేరకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ఆయన వెంట జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, డిఆర్ఓ పి.వెంకటరమణ, బాపట్ల ఆర్డిఓ జి.రవీందర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కృష్ణకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ లను అందజేస్తున్న వరికుటి అశోక బాబు



కొల్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొల్లూరులోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం ఏర్పాటు చేసిన సభలో అర్హులైన లబ్ధిదారులకు నూతన పింఛన్ లను వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికుటి అశోక్ బాబు చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందజేస్తుందన్నారు. కొల్లూరు మండలం లో మొత్తం 176 కొత్త పించన్ లు మంజూరు అయ్యాయని అన్నారు.కొల్లూరు మండలంలో లంక భుములాకు శాశ్వత పట్టాలను అందజేసిన ఘనత వైసీపీ ప్రభుత్వందే ననీ అన్నారు. గత ప్రభుత్వం చేయలేని ఎన్నో మంచి పనులను వైసీపీ ప్రభుత్వం చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గం లో నడిపించింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ రావు, కొల్లూరు గ్రామపంచాయతీ కార్యదర్శి బి. మల్లికార్జున్ జడ్పిటిసి చొప్పర సుబ్బారావు, వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, మాజీ ఎంపీపీ పెరికల పద్మారావు, వేమూరు మార్కెట్ యార్డు చైర్మన్ ఉప్పుశిరీష, శ్రీనివాసరావు, మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వైసిపి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ స్కూలు కన్నా ప్రభుత్వ స్కూలు మిన్న అనేలా పోటీ పడండి



బాపట్లటౌన్,మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ స్కూల్ అసిస్టెంట్స్ అసోసియేషన్ బాపట్ల జిల్లా శాఖ అధ్యక్షులు కే పిచ్చయ్య, ప్రధాన కార్యదర్శి సిహెచ్ టి వి సురేష్ ఆధ్వర్యంలో నాయకులు జిల్లా విద్యాశాఖ అధికారి పి వి జె రామారావు ను ఆయన కార్యాలయంలో కలసి ఘనంగా సత్కరించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసి మిఠాయిలు తో నోరు తీపి చేసి స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ వాల్ క్యాలెండర్ డి ఈ ఓ చేతుల మీదుగా విడుదల చేశారు. అనంతరం డి ఈ ఓ యూనియన్ నాయ కులకు కూడా శుభాకాంక్షలు తెలియజేసి బాపట్ల జిల్లాలో విద్యాభివృద్ధికి కృషి చేయాలని 2023బి24 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించాలని అందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని. 10వ తరగతి విద్యార్థులకు సిలబస్ త్వరగా పూర్తి చేసి, రివిజన్ ప్రారంభించాలని డి ఈ ఓ రామారావు అన్నారు. స్కూల్ సమయం ముగిశాక సాయంత్రం 5.30 వరకు స్టడీ అవర్స్ నిర్వహించాలని, డైలీ టెస్ట్ లు, మోడల్ టెస్ట్ లు జరపాలని అన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ తోపాటు మంచి నడవడిక నేర్పాలని డి ఈ ఓ సూచించారు. ఈ సందర్భంగా స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ బాపట్ల జిల్లాలో ఉపాధ్యాయుల సమస్యలపై జిల్లా విద్యాశాఖ అధికారికి మెమొరాండం అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శి లతో పాటు ఇతర నాయకులు ఏ వీరస్వామి, వై శ్రీకృష్ణ, దండా శ్రీరామకృష్ణ, వై చిన్నకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఏ. పి. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె గత నెల 20వ తేదీ నుండి నిరవధికంగా నిర్వహిస్తున్నారు. గురువారం స్థానిక మండల విద్యా వనరుల కేంద్రం వద్ద బయట నుంచి వారు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్షలో పనిచేస్తున్న అన్ని విభాగాల వారి ఉద్యోగాలను రెగ్యులర్ చేయాల న్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి, సమాన వేతనాన్ని అమలు చేయాలన్నారు.హెచ్ ఆర్ పాలసీని అమలు చేసి,వేతనాలను పెంచాలన్నారు.ఉద్యోగ భద్రత కల్పించి,ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు అందేలా చూడాలన్నారు. ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచాల న్నారు.చైల్డ్ కేర్ లీవులు అమలు చేయాలన్నారు. గ్రాడ్యుటి, రూ 10 లక్షలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ తక్షణమే అమలు చేయాలన్నారు.డి ఎ మరియు హెచ్ఆర్ఏ తో కూడిన జీతం అమలు చేయాలన్నారు.సమగ్ర లో ఉన్న అన్ని ఖాళీలను భర్తీ చేయాలనివారు డిమాండ్ చేశారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు ఎంఈఓ కార్యాలయం ఎదుట బైఠాయించారు.ఈ కార్యక్రమంలో సి ఆర్ ఎం టి ఎస్ లు, కోఆర్డినేటర్లు,డేటా ఎంట్రీ ఆపరేటర్లు, అకౌంటెంట్లు, మెసెంజర్లు,నిరసనలో పాల్గొన్నారు.

## నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ



కొల్లూరు, మేజర్‌న్యూస్ నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్‌ను గురువారం కొల్లూరు ఎంపీడీవో కార్యా లయంలో నియోజకవర్గ సమన్వయకర్త వరకుటి అశోక్ బాబు ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో కూచిపూడి మోషే, మాతంగి రత్నకుమార్, ఆళ్ళమూడి మధు, మరియు వైఎసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పుష్పాలంకరణ వేడుకలలో ఏ ఎం సి చైర్మన్ సీతారామిరెడ్డి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం పంచాయతీ ఎంవి రాజుపాలెంకు చెందిన పిట్టు బాలకృష్ణారెడ్డి ,దేవి దంపతుల కుమార్తె ఓణీల ఫంక్షన్ లో బాపట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతిబోయిన సీతారామిరెడ్డి పాల్గొని యశస్విని ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో మాజీ ఉప సర్పంచ్ అట్ల పెద శ్రీనివాసరెడ్డి,అట్ల హరిబాబు రెడ్డి , గిరిబాబు రెడ్డి ,మేంబర్ పాలిరెడ్డి ,పయనం శ్రీనివాసరెడ్డి,రాయుడు ,నారాయణ రెడ్డి ,వీరారెడ్డి తదితరులు ఉన్నారు.

## ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ పనులు గుర్తింపు

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలం లోని ఈతముక్కల గ్రామ పంచాయతి నందు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంకు సంబంధించి 2024-25 సంవత్సరంలో చేపట్టబోయే పనులు గుర్తింపు, ఆమోదం కొరకు గ్రామ సభ ఏర్పాటు చేయడము జరిగినదనీ ఎంపీడీవో పి.సుజాత తెలిపారు. పిఆర్ఎ పద్దతిలో సోషల్ మ్యాప్, రిసోర్స్ మ్యాప్ మరియు ట్రాన్సెక్ట్ వర్క్ ద్వారా గ్రామములో పనులు గుర్తించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యం.పి.టి.సి సభ్యలు రవీంద్రా రెడ్డి, యం.పి.డి.ఓ సుజాత, ఈఓఆర్డి బాల చెన్నయ్య, గ్రామస్థులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీల భూ కొనుగోలు డాక్యుమెంట్స్ వెంటనే ఇవ్వాలి: నీలం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూమి కొనుగోలు డాక్యుమెంట్స్ తొరగా ఇప్పించాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ను దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్ర రావు డిమాండ్ చేశారు. గురువారం జరిగిన సమావేశంలో నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ జగనన్న సంపూర్ణ దళిత భూ హక్కు పథకం ద్వారా ఎస్సీ కార్పొరేషన్ భూమి కొనుగోలు పథకం ద్వారా భూములు పొందిన వారి ఋణం రద్దు చేస్తూ రిజిస్ట్రేషన్ చేసిన పత్రాలు ఇవ్వవలసి ఉంది. జగన్ పాదయాత్రలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూములు పొందిన వారికి ప్రభుత్వ బకాయి రద్దు చేసి సంపూర్ణ హక్కు కలిపిస్తానని చెప్పి ఉన్నారు. నాలుగున్నర ఏళ్ల నుంచి జగన్ హామీ ఎండమావి గానే మిగిలిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ కార్పొరేషన్ ఎస్సీ కార్పొరేషన్ మార్ట్ గేజ్ ద్వారా 14223 మంది లబ్ధిదారులకు 16213 ఎకరాల భూమిని భూమికి చెందిన భూ హక్కు పత్రాలను ఇవ్వవలసి ఉంది. అదిగో ఇస్తాం ఇదిగో ఇస్తాం అంటూ 2023వ సంవత్సరం ఆగస్టు 8న జీవో నెంబర్ 51 ద్వారా ఎస్సీల భూములు మార్ట్ గేజ్ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. జగన్ ప్రభుత్వం ఎస్సీల భూములను రిజిస్ట్రేషన్ చేస్తూ జీవో ఇచ్చి 5 నెలలు ఐనా కొన్ని జిల్లాల్లో భూ హక్కు పత్రాలు లబ్దిదారులకు ఇచ్చారు. కానీ ప్రకాశం బాపట్ల జిల్లాల్లో 22( ఏ ) లిస్ట్ రిజిస్ట్రేషన్ యాక్ట్ 1908 ప్రకారం తొలిగించి ఎస్సీ లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలు ఇవ్వవలసి ఉంది. ప్రకాశం జిల్లాలో 1746 ఎకరాలు 1915 మంది లబ్దిదారులకు, బాపట్ల జిల్లాలో 471 ఎకరాలు 710 భూ లబ్దిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలు ఇవ్వవలసి ఉంది. ఈపత్రాలు మంత్రులచేత ఇప్పిస్తాం ఎమ్మెల్యేల లేచేత ఇప్పిస్తాం ఇన్చార్జిల చేత ఇప్పిస్తాం అంటూ ఎస్సీ కార్పొరేషన్ అధికారులు కాలం వెల్ల బుచ్చారన్నారు. త్వరలో ఎన్నికల కోడ్ సమిపిస్తునందున వెంటనే ఎస్సీ కార్పొరేషన్ ల్యాండ్ పర్చేస్ స్కీం రిజిస్ట్రేషన్ డాకుమెంట్స్ ఎస్సీ లబ్దిదారులకు ఇప్పించాలని జిల్లా కలెక్టర్‌ను దళిత నేత నీలం నాగేంద్ర రావు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాల మహానాడు అధ్యక్షులు దార అంజయ్య, తానికొండ ఆనంద్, కాకుమాను రవి, కోటి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించాలి

జిల్లా ఎస్పీను కలిసిన సుజన్ మాదిగ




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎస్సీ ఎస్టీ ప్రజల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము సుజన్ మాదిగ జిల్లా ఎస్పీ మలిక గర్గ్ గార్గ్‌ను డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కార్యాలయంలో ఎస్పీని కలిసి విజ్ఞప్తి చేశారు. కార్యాలయంలో మాట్లాడారు. కొంతకాలంగా సోమవారాల్లో జరిగే గ్రీవెన్స్ సమావేశాలు వాయిదా పడ్డాయని సుజన్ మాదిగ ఎస్పీ దృష్టికి తీసుకు వచ్చారు. ఎస్సీ ఎస్టీలపై జరిగే అత్యాచారాల్లో రాష్ట్రంలోనే ప్రకాశం జిల్లా రెండో స్థానంలో ఉందన్నారు. గతంలో భౌతిక దాడులు మాత్రమే ఉండేవని, ఇప్పుడు ఆర్థిక దోపిడీతో పాటు, రాజ్యాంగ హక్కుల్ని కూడా కాల రాస్తున్నారని సుజన్ తెలిపారు. అధికారులు కూడా ఎస్సీ ఎస్టీల పట్ల వివక్ష చూపుతున్నారని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నారని సుజన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీల సమస్యలు దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. దళిత సంఘాల ఐక్యవేదిక జాతీయ నాయకులు చప్పిడి వెంగళరావు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా డీఈఓ ఇటీవల జరిగిన ఎయిడెడ్ టీచర్ పోస్టుల భర్తీలో ఎస్సీ మహిళలకు రావాల్సిన సుమారు 50 పోస్టులు రాకుండా, తప్పుడు రోస్టర్ పాయింట్లతో ఆదేశాలు జారీ చేసి ఎస్సీలకు నష్టం చేశారన్నారు. జనవరి 10 తరువాత ఎస్సీ ఎస్టీల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేసేందుకు జిల్లా ఎస్పీ అంగీకరించారు.

దళిత సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు చప్పిడి వెంగళరావు, మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య డీఈఓ సుబ్బారావుపై చేసిన ఫిర్యాదు మేరకు ఒంగోలు డిఎస్పీ ద్వారా విచారణ జరిపిస్తానన్నారు. జిల్లా ఎస్పీ మల్లికాగార్గ్‌తో మాట్లాడిన వారిలో దళిత సంఘాల ఐక్యవేదిక జాతీయ నాయకులు చప్పిడి వెంగళరావు, వివిధ సంఘాల నాయకులు గర్నెపూడి యోహన్, దండెల కృష్ణ, ఐజాక్, శేఖర్, అభిషేక్ లు ఉన్నారు.

# సావిత్రి భాయిపూలేని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి : డాక్టర్ హర్ష




ఒంగోలు, మేజర్‌న్యూస్: తొలి మహిళా ఉపాధ్యాయురాలు, నిమ్న వర్గాల చదువు హక్కులకోసం, మహిళలు, అంటరాని ప్రజల పక్షాన తన జీవిత చరమాంకం నిలబడి పోరాడిన సావిత్రి భాయి పూలే జయంతి కార్యక్రమాన్ని గురువారం ఒంగోలులోని ప్రభుత్వ బాలికల వసతి గృహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి భాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి జై భీం సంస్థ అధ్యక్షుడు నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలతో సంబంధం లేకుండా ఆమె మహిళా విద్యాభివృద్ధికి శక్తి సామర్థ్యాలు మించి పనిచేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం సోషల్‌వర్క్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ హర్ష ప్రీతం దేవ్ కుమార్ మాట్లాడుతూ భారత సమాజం వెలివేసిన నిమ్న వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడిన సావిత్రిభాయి పూలే భావజాలంతో నేటి సమాజం చైతన్యం కావాలని అన్నారు. ఈకార్యక్రమంలో హాస్టల్ వార్డెన్లు స్వప్నలత, శిరీష పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ముత్యాల భారతినారాయణరెడ్డి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అయ్యలూరివారిపల్లె సర్పంచ్ ముత్యాల భారతి నారాయణరెడ్డి దంపతులు కుటుంబ సభ్యులు గురువారం కలియుగ దైవం తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామిని ఉదయం విఐపి బ్రేక్ సమయంలో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వర్షాలు సకాలంలో పడి నూతన సంవత్సరంలో ప్రజలు ఆనందంగా ఉండాలని కోరుకున్నట్లు ముత్యాల భారతి నారాయణరెడ్డి తెలిపారు.

## పెంచిన పింఛన్లు పంపిణీ

దొనకొండ, మేజర్‌న్యూస్: దొనకొండ పంచాయతీలో జనవరి నెల నుంచి రూ.3వేలు పెంచిన పింఛన్లను గురువారం దొనకొండ ఉప సర్పంచ్ పటాన్ ఇమ్రాన్ ఖాన్ వార్డు మెంబర్లు సయ్యద్ ముజాహిద్ కోటపాటి రామారావు చేతుల మీదుగా అందించారు ఎవరైనా అర్హులు ఉంటే నూతన పింఛన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## 6 నుండి ఎడ్ల బల ప్రదర్శన

దర్శి, మేజర్‌న్యూస్:దర్శిలో జనసేన నాయకులు గరికపాటి వెంకట్ ఆధ్వర్యంలో ఈ నెల 6నుండి 9వరకు జాతీయ స్థాయిలో ఎడ్ల బల ప్రదర్శన ను ఎర్పాటు చేశారు. అద్దంకి రోడ్డులో ప్రాంగణంను ఏర్పాటుచేశారు. అందులో భాగంగా గ్రౌండ్ మొత్తం చదును చేశారు. ఎడ్ల బల ప్రదర్శనకు కోర్టు ను చదును చేశారు. పోటీలను తిలకించేందుకు వచ్చే ప్రేక్షకులకు ఇబ్బంది లేకుండా గ్యాలరీలను ఏర్పాటు చేశారు. పందెలకు వచ్చే వారికి అక్కడే వసతి ని ఎర్పాటు చేశారు. రాత్రి వేళలో ఇబ్బంది లేకుండా ఫ్లడ్ లైట్‌లు ఏర్పాటు చేశారు.



## అలేఖ్యను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి: బీవి సాగర్

ఎస్ఐగా ఎంపికైన అలేఖ్యకు ఘన సన్మానం



ఒంగోలు, మేజర్‌న్యూస్: కృషి పట్టుదలతో పేద ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందించాలనే ఏకైక లక్ష్యంతో చేస్తున్న కానిస్టేబుల్ ఉద్యోగంతో సంతృప్తి చెందకుండా ఉన్నత ఉద్యోగం లక్ష్యంతో కృషి పట్టుదలతో ఎస్సై ఉద్యోగానికి ఎంపికైన అలేఖ్యను పలువురు ఆదర్శంగా తీసుకోవాలని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బీవి సాగర్ పేర్కొ న్నారు. గత కొద్దిరోజుల క్రితం ప్రభుత్వ నిర్వహించిన ఎస్సై పరీక్షలలో ఎస్సై గా ఎంపికైన ప్రస్తుతం కొత్తపట్నం పోలీసులను కానిస్టేబుల్ పనిచేస్తున్న అలేఖ్యను ఇద్దరు కూతుర్లైన బి. అక్సా, బిహవీల, వాలంటీర్ రేవతితో తన గృహంలో అలేఖ్యను సత్కరించారు. రాబోయే రోజుల్లో తన వంతు విధి నిర్వహణలో చట్ట ప్రకారం న్యాయపరకారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పేదమహిళ బాలికల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు

– నివాళులర్పించిన డిఆర్వో శ్రీలత –



ఒంగోలు, మేజర్‌న్యూస్: అందుల ఆరాధ్య దైవం, బ్రెయిలీ లిపి సృష్టికర్త లూయి బ్రెయిలీ 215వ జయంతి వేడుకలను గురువారం ఒంగోలు ప్రకాశం భవనం అందరి స్పందన హాల్లో ఘనంగా నిర్వహించారు. విభిన్న ప్రతిభావంతులు హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి అర్చన అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీలత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత ప్రకాశం భవనం ఎదుట గల్ లూయి బ్రెయిలీ విగ్రహానికి, స్పందన హాలు ఏర్పాటు చేసిన బ్రెయిలీ చిత్రపటానికి అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదుపరి జ్యోతి ప్రజ్వలనం చేశారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ అంధుల సంక్షేమానికి ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. సహాధ్యక్షురాలు అర్చన మాట్లాడుతూ అందులకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ అధికారి సునీల్ కన్నా, డిఆర్డీఏ పిడి రవికుమార్, సైనిక్ వెల్ఫేర్ అధికారిని రజనీకుమారి, మైనార్టీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ధనలక్ష్మి,విజిలెన్స్ అధికారి ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు. సభానంతరం అందులో క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అంద ఉద్యోగులతో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, PATIBANDLA SIRISHA (OLD NAME ) D/o. RAGHAVA RAO, R/o D.No.14-48, Anubrolu Vari Palem, Korisapadu Mandal, Bapatla District, Andhra Pradesh, India, have changed my name to SIRISHA GADDIPATI (New Name) W/o.PRUDHVIRAJ CHOUDARY GADDIPATI. Henceforth I will be called **SIRISHA GADDIPATI** for all purposes.

## ఒంగోలు నగరపాలక సంస్థ, ఒంగోలు

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీస్ నెం.
1136/2023-24 నుండి 1180/2023-24 వరకు, తేది : 04-01-2024

| | | టెండర్ నోటీస్ నెం. 1136/2023-24 నుండి 1151/2023-24 వరకు | టెండర్ నోటీస్ నెం. 1152/2023-24 నుండి 1180/2023-24 వరకు |
|---|---|---|---|
| 1. | మొత్తం పనుల సంఖ్య | 16 | 29 |
| 2. | మొత్తం పనుల అంచనా విలువ | రూ. 94.52 లక్షలు | రూ. 188.60 లక్షలు |
| 3. | 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేసులో టెండర్ షెడ్యూల్ లభ్యమగు ప్రారంభ తేది. | 05-01-2024 సాయంత్రం 4 గం॥ నుండి | 05-01-2024 సాయంత్రం 4 గం॥ నుండి |
| 4. | 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేసులో టెండర్ షెడ్యూల్ లభ్యమగు చివరి తేది | 12-1-2024 సాయంత్రం 4.00 గం.ల వరకు | 19-1-2024సాయంత్రం 4.00 గం॥ల వరకు |
| 5. | 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేసులో ప్లేసులో ఆన్‌లైన్ ద్వారా బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయము | 12-1-2024 సాయంత్రం 4.15 గం.ల వరకు | 19-1-2024 సాయంత్రం 4.15 గం॥ల వరకు |
| 6. | ప్రైస్ బిడ్ తెరుచుటకు నిర్ణయించిన తేది మరియు సమయము | 12-1-2024 సాయంత్రం 4.30 గం.ల వరకు | 19-1-2024 సాయంత్రం 4.30 గం॥లకు |

ఇతర వివరములకు సంప్రదించవలసిన చిరునామా
www.apeprocurement.gov.in
వివరములకు : 98499 06599

సం// కమీషనర్
ఒంగోలు నగరపాలక సంస్థ



చంద్రన్నకు స్వాగతం
నిరంకుశ పాలన విముక్తికై నడుంబిగించి...
రాష్ట్ర అభివృద్ధికై... అలుపెరగని బాటసారిగా...
నిరంతరం పోరాటం చేస్తూ...
ఎన్నికల సమర శంఖారావానికి
తొలి అడుగు మన కనిగిరి నుండి ప్రారంభిస్తున్న
శ్రీ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గారు
మాజీ శాసనసభ్యులు, కనిగిరి, ప్రకాశం జిల్లా
మన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి
అతిరధ మహారధులకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలందరికి
స్వాగతం సుస్వాగతం
మీ...
భావితరాల భవిష్యత్తు కోసం
తెలుగుదేశం పిలుస్తోందా...
రా... కదలి రా...
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు
మాజీ ముఖ్యమంత్రి వర్యులు
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు
పువ్వాడి
జగదీష్ చంద్రబోస్
పువ్వాడి
సుభాష్ చంద్రబోస్
పువ్వాడి మల్లిఖార్జున వెంకట నారాయణ, పువ్వాడి బ్రదర్స్
పెద్దఅలవలపాడు పిసిపల్లి మండలం, ప్రకాశం జిల్లా


మా చంద్రన్నకు
స్వాగతం.. సుస్వాగతం
నేడు కనిగిరి నియోజకవర్గంలో
సమరశంఖారావాన్ని
పూరించుటకు కనిగిరికి విచ్చేస్తున్న
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు
శ్రీ నారా చంద్రబాబు
నాయుడు గారికి,
తెలుగుదేశం - జనసేన పార్టీ
నాయకులకు, కార్యకర్తలకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
అతిరథ మహారథులందరికీ
స్వాగతం... సుస్వాగతం...
పువ్వాడి వెంకటేశ్వర్లు
టిడిపి మండల అధ్యక్షులు,
పామూరు
ఏలూరి వెంకటేశ్వర్లు
టి.డి.పి. ఒంగోలు పార్లమెంటు
కమిటీ తెలుగురైతు, అధ్యక్షులు
అడుసుమల్లి
ప్రభాకర్ చౌదరి
క్లస్టర్ ఇన్‌ఛార్జి, పామూరు
గుంటుపల్లి
శ్రీనివాసులు
క్లస్టర్ ఇన్‌ఛార్జి
పువ్వాడి రామారావు
టిడిపి మండల సీనియర్
నాయకులు, పామూరు
పువ్వాడి రామక్రిష్ణ
టిడిపి నాయకులు,
పామూరు

## జై గౌడ్ బహుజన సంక్షేమ సంఘం నూతన కమిటీ



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: జై గౌడ్ బహుజన సంక్షేమ సంఘం ఒక గౌడ సంఘానికి కాదని బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు చెందిన సంగం అని జాతీయ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది బొర్రా శ్రీనివాసరావు అన్నారు. గురువారం చెరుకుపల్లి మండలం నూతన కమిటీ ఎన్నిక అనంతరం ఆయన మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల వారిపై దాడులు కక్షపూరిత చర్యలు చేపడితే బాధితుల పట్ల సంఘం అండగా నిలబడుతుందని న్యాయం కోసం ముందుంటామని ఆయన తెలిపారు ప్రతి ఒక్కరూ సభ్యులుగా చేరి సంఘం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని బొర్రా కోరారు.నూతన కమిటీ ఎన్నికమండల అధ్యక్షులుగా ఒట్టు శివ గణేష్,కార్యదర్శి గా ఈవూరి సతీష్,ప్రధాన కార్యదర్శి గా తాతా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా కాటూరి శ్రీనివాసరావు, కోశాధికారిగా ముంత రాకేష్ కుమార్ మరో 24 మంది సభ్యులను ఎన్నుకున్నారు.

## రా కదలిరా... ఛలో కనిగిరి పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎరిక్షన్ బాబు



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: కనిగిరిలో జరగబోయే టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమర శంఖారావం సభకు యర్రగొండపాలెం నియోజకవర్గం నుండి భారీగా తరలిరావాలని నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఛలో కనిగిరి పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేపల్లెలో విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ కు ఎస్ఐ ఉద్యోగం



రేపల్లె, మేజర్‌న్యూస్: పట్టణ పోలీస్ స్టేషన్ నందు కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ, ఇటీవల విడుదలైన ఎస్సై పోటీ పరీక్షల ఫలితాలలో సివిల్ ఎస్.ఐ గా ఎంపిక అయిన ఎమ్.వెంకటేష్ బాబు ను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతు 2013 బ్యాచ్ సివిల్ కానిస్టేబుళ్ల గా పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించి అనేక కేసులలో ఉత్తమ ప్రతిభను కూడా కనపరిచారని ఇప్పుడు ఎస్సైగా ఎంపీ కావడం అభినందించదగిన విషయం అన్నారు. నగరం మండలం వుయ్యూరు వారి పాలెం గ్రామంలోని వ్యవసాయ కూలి రైతు కుటుంబంకు చెందిన ఎమ్.వెంకటేష్ బాబు 2013వ సంవత్సరంలో సివిల్ కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలోకి ప్రవేశించి ఏంతో పట్టుదలతో నిరంతరం కృషిచేసి ఇటీవల విడుదలైన ఎస్సై పోటీ పరీక్షల ఫలితాలలో సివిల్ ఎస్.ఐ గా ఎంపిక అవ్వడం అభినందనీయమన్నారు. ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు, స్వగ్రామానికి మంచి పేరు తీసుకురావాలని, ఎస్సై శిక్షణను విజయవంతంగా ముగించి సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు.

# అందరికీ సంక్షేమంఅందించడమే ముఖ్యమంత్రి ఆశయం



రేపల్లె, మేజర్‌న్యూస్: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయం అని నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈవూరి గణేష్ అన్నారు. పట్టణంలోని సీతా రామయో గిని కల్యాణ మండపంలో గురువారం నిర్వహించిన నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లా డుతూ రాష్ట్రంలో ఏ అవ్వ తాత పెన్షన్ కోసం ఇబ్బంది పడకూడదని వారి గృహా ల వద్దకే వాలంటీర్ వ్యవస్థ ద్వారా పెన్షన్ను అందిస్తూ జగనన్న అందరు హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. ఎన్నికల హామీలలో 99% నెంవేర్చి సంక్షేమానికి చిరునా మాగా జగనన్న పరిపాలన కొనసాగిస్తున్నారని గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఇలాంటి పరిపాలన చేయలేదని ఆయన తెలిపారు. ఇంతటి సూపర్ పాలన అందిస్తున్న జగనన్నకు అందరం అండగా నిలవాలని రానున్న ఎన్నికలలో రెండో సారి ముఖ్యమంత్రి పీఠంపై జగనన్నను కూర్చోబెట్టడానికి ప్రతి ఒక్కరం కృషి చేయాలని ఆయన కోరారు. సీఎం జగన్ ఎన్నికల హామీలో పింఛన్ల పెంపు ప్రధానమైనది అన్నారు. ప్రస్తుతం మూడు వేల రూపాయలు చేయడంతో ఎన్నికల హామీని నెరవేర్చినట్లైందని తెలిపారు. గత ఎన్నికలకు రెండు నెలల ముందు వరకు పెన్షన్ మొత్తం కేవలం రెండు వేల రూపాయలు ఇచ్చేవారని చెప్పారు. బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జున రావు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో పెన్షనర్లకు కానుక ప్రకటించిన ఏపీ ప్రభుత్వం దేశంలోనే అత్యధిక పెన్షన్ చెల్లిస్తున్న రాష్ట్రంగా రికార్డు సృష్టించిందన్నారు . సీఎం జగన్మోహన్ రెడ్డి వివక్షత లేకుండా అర్హతే ప్రమాణికంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్య క్రమ ంలో మున్సిపల్ చైర్ పర్సన్ కట్ట మంగ, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు గుజ్జ ర్లమూడి ప్రశాంత్ కుమార్, తూనుగుంట్ల కాశీ విశ్వనాథ గుప్తా, మండల పరిష త్ అ ధ్యక్షులు పెనుమాల సుశీల మేడి కొండ సుధాకర్ చంద్రహాసన్, మండల పరి షత్ ఉపాధ్యక్షులు రావు నెహ్రూ లక్ష్మి ప్రభాకర్, నియోజకవర్గ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు మండలి అంజ య్య, మండల పరిషత్ అభివృద్ధి అధికా రిని కే శివ పార్వతి, ఈ ఓపిఆర్డీ కె.ఎస్. మల్లిఖా ర్జున రావు, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్ ఫరీద్, కౌన్సిలర్లు సర్పం చులు ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి మల్లఖంబ్ పోటీలకు చింతాయపాలెం విద్యార్థులు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: 69వ ఎస్ జి ఎఫ్ ఐ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియ వారు జాతీయ స్థాయి మల్లఖంబ్ పోటీలను మధ్యప్రదేశ్ లోని ఉజ్జయిని లో ఈ నెల 08 నుంచి 12 వరకు జరిగే పోటీలలో ఆంధ్రప్రదేశ్ టీములో అత్యంత ప్రతిభ కనబరిచారని చింతాయిపాలెం హైస్కూల్ హెచ్ ఎం వెంకటరావు తెలిపారు. క్రీడాకారులు అండర్ -14 బాలుర విభాగంలో కె.జయ చంద్ర రెడ్డి 8వ తరగతి ,రాష్ట్రస్థాయి మల్లఖంబ్ పోటీలలో తృతీయ స్థానము,అండర్ 17 బాలుర విభాగంలో పి. కార్తీక రెడ్డి 10 వ తరగతి తృతీయ స్థానము , అండర్ -17 బాలికల విభాగంలో పి అనూరాధ రెడ్డి 10వ తరగతి ,ఎం. జాహ్నవి 10వ తరగతి తృతీయ స్థానాలు సాధించారు. పి. జాస్సికా 8 వ తరగతి విద్యార్థి అండర్ -19 బాలికాల విభాగంలో తృతీయ స్థానము పొంది జాతీయ స్థాయి మల్లిఖంబ్ పోటీలకు ఎంపికైనారని పాఠశాల ప్రధానాపాదాయలు తోట వెంకట రాజు, పి డి ఎం.గోపి తెలియజేసిన్నారు. ఈ అబినందన కార్యక్రమములో ఉపాధ్యాయలు ఎం. పద్మకుమారి, నర్రా శ్రీనివాసరావు, పుష్పేంద్ర రెడ్డి, శ్రీనివాస రెడ్డి, శేషు, రాఘు వేంద్ర, శ్రీనివాసరావు ,ఉపాధ్యాయేతర సిబ్బంది గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రెండోరోజు బిక్షాటన ప్రదర్శన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం మున్సిపల్ ఆఫీస్ ముందు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రెండవ రోజు నిరవధిక దీక్ష శిబిరంలో భిక్షాటన చేసి వారి నిరసన తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్, సానిటరీ వర్కర్స్ యూనియన్ వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని చేస్తున్నా దశలవారి పోరాటం పై చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న ప్రభుత్వం. యూనియన్ నాయకులు ప్రభుత్వంతో జరిపిన సంప్రదింపులు విఫలమై గత్యంతరం లేని పరిస్థితుల్లో సమ్మెకు పిలుపుతో రోడ్డుపైకి వచ్చామని మమ్మల్ని వీధిపాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు కార్మికులు. జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చేసిన పాదయాత్రలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. అధికారంలోకి రాగానే పరిష్కరిస్తానన్న మా సమస్యలను అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు అవుతున్న అమలు చేయలేదని. చిరు ఉద్యోగులమైన మాకు వెంటనే ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు సమాన పనికి సమాన వేతనం నుంచి మా కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని పలు డిమాండ్స్ పరిష్కరించాలని పరిష్కరించేంతవరకు ధర్నా కొనసాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బాపట్ల జిల్లా కార్యదర్శి జెల్ది భాగ్య శ్రీధర్, డివి సుబ్బారావు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు, ఎన్ సత్యవతి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ, శారద, అంకమ్మరావు, విజయలక్ష్మి అల్లా బక్షి పాల్గొన్నారు.

## ప్రభుత్వ జీవోను దగ్ధం చేస్తున్నఅంగన్వాడీలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: అంగన్వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడుతూ విధులకు హాజరు కాకపోతే తొలగిస్తామంటూ తీసుకొచ్చిన సర్కులర్ కాపీలను గురువారం దగ్ధం చేసి నిరసనను తెలియజేశారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద 24వ రోజు సమ్మె కొనసాగింది.ఈ సందర్భంగా ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ భట్టిప్రోలు, పల్లెకోన,వెల్లటూరు సెక్టార్ నాయకులు రమాదేవి,సూర్యలక్ష్మి, గృహలక్ష్మి మట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం మా సమస్యలు పరిష్కరించకుండా సానుకూలంగా ఉన్నా, నిన్న బుధవారం శాంతియుతంగా కలెక్టరేట్ దగ్గర ధర్నా చేస్తు న్న అనేకమంది అంగన్వాడి వర్కర్లను అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం సిగ్గుచేటన్నారు.అదేవిధంగా అంగన్వాడి సమస్యలు పరిష్కరించకుండా 5 తేదీ సమ్మె విరమించి డ్యూటీలోకి రావాలని లేకపోతే చర్యలు తీసుకుంటామంటూ బెదిరి స్తూన్నారు.ఈ నేపథ్యంల కలెక్టర్ విధులకు హాజరుకావాలని ఇచ్చిన ఉత్తర్వులను దగ్ధం చేయడం జరిగిందన్నారు.ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు మనోజ్ కుమార్ మాట్లా డుతూ ప్రభుత్వం బెదిరింపు ధోరణులు మానుకుని అంగ న్వాడీసమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమ్మె వల్ల జరిగే నష్టానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు,హెల్పర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలు ఉపాధ్యాయ సంఘాలు, అంగన్వాడీలకు ఆర్థిక సాయం అందించారు.

## అంధుల జీవితాలలో వెలుగులు నింపిన వ్యక్తి లూయిస్ బ్రెయిలీ



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్:లూయిస్ బ్రెయిలీ జన్మదిన సందర్భంగా స్థానిక భట్టిప్రోలు మండల పరిధిలోని అద్దేపల్లి ఎం పి యు పి ప్రాంగణంలోని భవిత కేంద్రం నందు కంటి చూపు లోపం కలిగి ప్రత్యేక విద్యార్థులను గుర్తించి వారిని సన్మానించారు.అనంతరం ఎంపీపీఎస్ జి సి విద్యార్థి కే.సాంబశివ నాయర్ లాప్టాప్,ఎంపీపీఎస్ బి ఆర్ విద్యార్థులకు స్టెతస్కోప్ మరియు టవల్స్ తుప్పట్లు బెడ్ షీట్లు,పండ్లు,బిస్కెట్లు పంచిపెట్టారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అందుల జీవితాలలో వెలుగులు నింపిన మహోన్నతమైన వ్యక్తి లూయిస్ బ్రెయిలీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి, ప్రధాన ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు ప్రశాంతి,అద్దేపల్లి పాఠశాల హెచ్ఎం రమా కుమారి,అద్దేపల్లి ఉర్దూ స్కూల్ ఖలీలూల్ల,ఆయా వాసంతి తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నాటు సారాయికి సిద్ధంగా వున్న వెయ్యి లీటర్ల బెల్లం ఊట ధ్వంసం



నగరం, మేజర్ న్యూస్ : బాపట్ల అడిషనల్ ఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక ఎస్ఇబి పరిధిలోని నగరం మండలం, జిల్లేపల్లిలో దాడులు నిర్వహించి నాటుసారాయి తయారుచేసే ప్రాంతాన్ని కనుగొన్నట్లు స్థానిక ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ దేవర శ్రీనివాసరావు తెలిపారు. గురువారం మండల పరిధిలోని జిల్లేపల్లి శివారు ప్రాంతంలోని మురుగు కాల్వ ప్రక్కన నాటు సారాయి తయారీకి సిద్ధంగా ఉన్న 1000 లీటర్ల బెల్లం ఊట, అందుకు సంబంధించిన పరికరాలను కనుగొని ధ్వంసం చేశామన్నారు. ఈ దాడుల్లో సిఐ దేవర శ్రీనివాసరావు తోపాటుఎస్ఐరవికుమార్, సిబ్బందివున్నారు.

## బిజెపి కేంద్ర వికసిత్ భారత్ సంకల్పయాత్ర



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అంది స్తున్న సంక్షేమ పథకాలను అన్నిశాఖల అధికారులతో కలిసి ప్రజలకు వివరించడానికి చేపట్టిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర గురువారం మండలంలోని నల్లమ డుగుల, పెదరాజుపాలెం పంచాయితీలలో మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా కేంద్రప్ర భుత్వ సంక్షేమ పథకాలను యంపిడిఓ రామచంద్రరావు పర్యవేక్షణలో డిజిటల్ వ్యాన్ ద్వారా ప్రదర్శించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకటర మణయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి ఉజ్జ్వల పథకం కింద ఉచితంగా గ్యాస్ పంపిణీ, అయుష్మాన్ భారత్ ఇతర కేంద్రప్రభుత్వ పథకాలను వివరించి డిజిటల్ వ్యాన్ ద్వారా రైతులకు డ్రోన్ పరికరం, ఇతర పథకాలను ప్రదర్శించి కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఉజ్జ్వల పథకం కింద మంజూరు అయిన గ్యాస్ పొయ్యిలు, సిలిండర్లు గ్రామసర్పంచ్ పందిళ్ళ నాగమణి ఎల్లయ్య లబ్దిదారులకు అందజేశారు. ఈకార్యక్రమంలో మండల బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాస్టర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్దదోర్నాల మండల పాస్టర్స్, సువార్తికుల అసోసియేషన్ కమీటి నూతన కార్యవర్గ ఎన్నిక సెంట్రల్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ అడ్డరోడ్ నందు సింగా రాజేష్ అధ్యక్షతన జరిగింది. నూతన అధ్యక్షుడిగా సువార్తికులు చాట్ల గంగయ్యని ఏకగ్రీవంగా పాస్టర్స్ అందరు ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా పూర్ణకంటి జేమ్స్, ఉపాధ్యక్షులు బుట్టి పాల్ స్పర్జన్, కార్యదర్శిగా సింగా ఏసన్న, ఉపకార్యదర్శి యలకపాటి రాజు, కోశాధికారి యలకపాటి ప్రేమన్న, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ మందగిరి చంద్రశేఖర్, బేతం యోహాన్, అడ్వయిజర్స్ సింగా రాజేష్, చాట్ల యిర్మియా, రికార్డ్ రైటర్‌గా డేవిడ్ రాజుని పాస్టర్స్, సువార్తికులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## మంత్రి సురేష్‌ని కలిసిన డెమోక్రసీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు షరీఫ్



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: డెమోక్రసీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు షేక్ షరీఫ్ గురు వారం జరుగుమల్లిలో ఎంపీపీ కార్యాలయంలో రాష్ట్ర పట్టణ అభివృద్ధి పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత సచివాలయ వస్తా ఎలా ఉంది ఏ విధంగా ఉందో అని మంత్రి జిల్లా అధ్యక్షులను అడిగి తెలుసుకున్నారు. స్పందించిన జిల్లా అధ్యక్షులు షేక్ షరీఫ్ మాట్లాడుతూ చేసిన తర్వాత ప్రజల సమస్యలు అక్కడికక్కడే నూరు శాతం పరిష్కారం అవుతుందని మండల కార్యాలయం చుట్టూ తిరగకుండానే ఆ సమస్య పరిష్కారం అవుతుందని ఇది జగనన్నకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు అని షరీఫ్ వెల్లడించారు.

## అన్నా రాంబాబుకు సీటు ఇవ్వాలి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని క్రిస్టియన్ మైనార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షు లు గోన రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, పార్టీ పెద్దలకి జిల్లా పెద్దలకి నా విన్నపం మన గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు అన్నా వెంకట్ రాంబాబు ప్రజలకు అందుబాటులో ఉండి వారికి కావాల్సిన అవస రాలను వారి సమస్యలను గుర్తించి వారికి ముం దుండి చూసుకుంటానని ప్రజలకు భరోసా ఇచ్చే మన ఎమ్మె ల్యేకి 2024 జరుగు సాధారణ ఎన్నికలలో శాసన సభ్యునిగా సీట్ ఇవ్వాలని గిద్దలూరు క్రిస్టియన్ మైనా రిటీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు గోన రంజిత్ తెలిపారు.

# ఎసీబీ వలలో దర్శి ఎస్సై రామకృష్ణ

- న్యాయవాది వద్ద నుండి రూ.20వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన ఎస్సై
- ఏడాదిలో ఎ.సి.బికి దొరికిన నలుగురు ఎస్ఐలు









దర్శి, మేజర్‌న్యూస్: లంచం తీసుకుంటున్న దర్శి ఎస్ఐ రామకృష్ణను ఎ.సి.బి అధికారులు వల పన్ని పట్టుకున్న సంఘటన దర్శిలో గురువారం చోటు చేసుకుంది. దర్శికి చెందిన న్యాయవాది శేషం రమణయ్య వద్ద నుండి 20 లంచం తీసుకుంటు ఉండగా ఎ.సి.బి అధికారులు పట్టుకున్నారు. ఎ.సి.బి డి.ఎస్.పి వల్లూరి శ్రీనివాసరావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎ.సి.బి డైరెక్టర్ రాజేంద్ర నాథ్ రెడ్డి ఆదేశాలు మేరకు దాడులు నిర్వహించినట్లు తెలిపారు. గత ఏడాదిలో కురిచేడు రోడ్డులో హత్య జరిగిందని అందులో శేషం రమణయ్య, ఆయన సోదరుడు చిన్న రమణయ్య, నిందితులుగా ఉన్నారని, అప్పట్లో కేసు నమోదు అయ్యింది అని డి.ఎస్.పి తెలిపారు. అనంతరం నిందితులపై రౌడీ షీట్ ఓపెన్ చెయ్యటం జరిగిందన్నారు. దీనికి సంబందించి హైకోర్టులో తమపై ఉన్నా రౌడీ షీట్‌ను తీసివేయాలని పిల్ దాఖాలు చేశారు. వీరి పై విచారించి నివేదకను అందచేయాలి ఎస్‌పి, దర్శి డి.ఎస్.పి, ఎస్ఐను హైకోర్టు ఆదేశించింది. స్థానిక ఎస్ఐ రామకృష్ణ న్యాయవాది రమణయ్య ను పిలిపించి మీకు అనుకూలంగా రాస్తాను, అందుకు గాను 20వేలు రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లంచం ఇవ్వటం ఇష్టం లేని రమణయ్య జనవరి 1న ఎ.సి.బి అధికారులను ఆశ్రయించారు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, లంచం తీసుకుంటుండగా పట్టుకున్నట్లు డి. ఎస్. పి తెలిపారు. నెల్లూరు ఎ.సి.బి కోర్టులో శుక్రవారం హాజరు పరిచనున్నట్లు డి.ఎస్.పి తెలిపారు. దర్శిలోని ఎస్ఐ రామకృష్ణ ఇంట్లో రెవిన్యూ అధికారులు సమక్షంలో సిఐ అపర్ణ సోదాలు నిర్వహించారు. ఎవ్వరైనా ప్రభుత్వ అధికారులు లంచం అడిగితే 14400 నెంబర్‌కు ఫోన్ చేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని డి.ఎస్.పి తెలిపారు. ఈ దాడులలో సి.ఐ.లు సి.హెచ్.శేషు, అపర్ణ, ఎస్ఐ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

**ఏడాదిలో ఎసిబికి దొరికిన నలుగురు ఎస్ఐలు**

ఏడాది లోపే లంచం తీసుకుంటు నలుగురు ఎస్ఐలు ఎ.సి.బికి పట్టు బడ్డారు. కొండేపిలో ఎస్ఐగా పనిచేస్తున్న రామకృష్ణ లంచం తీసుకుంటు పట్టుబడ్డారు. ఒంగోలు పట్టణంలో ఎస్ఐగా పనిచేస్తున్న షేక్ మహబూబ్ బాషా ఎ.సి.బి దాడులో పట్టు బడ్డారు. కొనకనమిట్ల ఎస్ఐగా పని చేస్తున్న కడలి దీపిక లంచం తీసుకుంటు పట్టుబడ్డారు. దర్శి ఎస్ఐ రామకృష్ణ లంచం తీసుకుంటూ ఎసిబికి పట్టు బడ్డారు. సుమారు 30సంవత్సరాలు క్రితం దర్శి ఎస్ఐగా పని చేసిన జయపాల్‌ను, విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగిని, ఎస్ఐ రామకృష్ణ లంచం తీసుకుంటుగా ఎసిబి అధికారులు పట్టుకున్నారు.

## శ్రీ అంకమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే అనగాని





రేపల్లె మేజర్‌న్యూస్: రేపల్లె రూరల్ మండలం నల్లూరిపాలెం గ్రామంలో వేంచేసిన గ్రామ దేవత శ్రీ అంకమ్మ తల్లికి స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనగాని సత్యప్రసాద్ గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం రానున్న ఎన్నికలలో చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిగా చేయాలని వారికి మంచి ఆరోగ్యం అందించాలని ఆయన కోరారు రాష్ట్రంలో జగన్ రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి ఏ ఒక్కరు కూడా సంతోషంగా లేరని దానికి నిదర్శనం అంగన్వాడి కార్యకర్తలు న్యాయవాదులు పారిశుధ్య కార్మికులు రోడ్డు పైకి వచ్చి నిరసనలు తెలపటమేనని ఆయన అన్నారు అధికారం కోసం అబద్ధపు వాగ్దానాలు చేసి జగన్ రెడ్డి రాష్ట్ర ప్రజలను మోసం చేశారని ఆరోపించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తాతా ఏడుకొండలు, వీరవల్లి శివరామకృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు పేదల పట్ల మక్కువ చూపించాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ పేద ప్రజల పట్ల మక్కువ చూపించి వారికి సహాయ సహకారాలు అందించాలని డివిజనల్ రెవిన్యూ అధికారిణి బి.ఎస్.హెలీ షారోన్ అన్నారు.గురువారం పట్టణంలో నిగుమ్మడి నాగయ్య ఎడ్యుకేషనల్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో పేద, ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లా డుతూ సమాజం పట్ల ప్రతి ఒక్కరు బాధ్యత కలిగి సమాజాభివృద్ధికి సహకరి ంచాలని ఆమె కోరారు సేవా కార్యక్రమా ల ద్వారా కొంతమందికైనా వారి అవసరాలను తీర్చిన వారమవుతామని సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరం కొంత సమయం కేటాయించాలని ఆర్డీవో కోరారు. ఈ కార్యక్రమం లో సొసైటీ డైరెక్టర్ గుమ్మడి కుమార్ , పి.నాగరాజు, సీనియర్ న్యాయవాది అంబేద్కర్ రిస్ట్ దారం సాంబశివరావు ,మంద్రు రత్న ప్రకాష్ , ఎ.ప్రదీప్, రత్న పాల్, డేనియల్, జీవన్, భాను, తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా పంచాయితీలలో పెన్షన్ పంపిణీ



రేపల్లె, మేజర్‌న్యూస్:ఎన్నికల హామీలలో ప్రధాన భూమిక పోషించిన పెన్షన్ల పెంపు కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జనవరి నుంచి 3000 రూపాయలు పెన్షన్ చేస్తానన్న హామీని నిలబెట్టుకున్నారని విశ్వేశ్వరం, సింగుపాలెం సర్పంచులు కర్రి శివమల్లేశ్వరరావు, యార్లగడ్డ రమాదేవి అన్నారు. గతంలో పెన్షన్ రావాలంటే ఎవరైనా చనిపోతే వారి స్థానంలో ఇచ్చేవారని నేడు అలాంటి పరిస్థితి ఏమీ లేదని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్ అందిస్తున్నారని తెలిపారు. గతంలో జన్మభూమి కమిటీల పేరుతో అవ్వ తాతలను మోసం చేసి వారి వద్ద నుంచి లంచాలు తీసుకుని పెన్షన్ కోసం దరఖాస్తు చేసే వారని ప్రస్తుతం అలాంటిదేమీ లేకుండా వాలంటీర్లు వారి గృహాలకు వెళ్లి అర్హత ఉన్న వారికి పెన్షన్ ఇప్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. అదే క్రమంలో కార్యాలయం చుట్టూ తిరగకుండానే ప్రతి నెల మొదటి తారీకున వారి గృహాల వద్దకు వెళ్లి వేకువ జామునే పెన్షన్ అందిస్తూ అవ్వ తాతలకు జగనన్న ప్రభుత్వం ఎంతగానో అండగా నిలబడిందన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపడుతున్న జగనన్నకు అందరం తోడుగా నిలబడాలని వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరం కృషి చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ రా కదలిరా శంఖారావం విజయవంతం చేయండి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: శుక్రవారం కనిగిరి పట్టణంలోని కొత్తూరు సమీపంలో వెలుగొండ సాధన గ్రౌండ్ నందు తెలుగుదేశం అధినేత, నవ్యాంధ్ర అభివృద్ధి ప్రదాత, మాజీముఖ్యమంత్రి నారా చంద్రబా బునాయుడు అధ్వర్యంలో ఎన్నికల శంఖారావం పూరించడానికి తలపెట్టిన తెలుగుదేశం రా కదలిరా బహిరంగ సభకు మండలం నుండి టిడిపి శ్రేణులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య), ప్రధాన కార్యదర్శి మన్నెపల్లి శ్రీనివాసులు, మండల తెలుగుయువత అధ్యక్షుడు బత్తుల రమణయ్య, పలువురు నాయకులు అన్నారు. గురు వారం స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగిన బహి రంగ సభ విజయవంతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడు తూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలు నిరంకుశ అవినీతి నియంత పాలన నుండి ప్రజలకు ఇబ్బందులు లేకుండా నారా చంద్రబాబునాయుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలో టిడిపి జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారం చేపట్టడానికి రా కదలిరా ఎన్నికల శంఖా రావం మొట్టమొదటి సభ కనిగిరిలో నియోజకవర్గ ఇంచార్జి మాజీఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసి ంహారెడ్డి అధ్యక్షతన జరుగుతున్నట్లు ఈబహి రంగసభ కు రాష్ట్ర, జిల్లా టిడిపి జనసేన నాయకులు పాల్గొం టారని మండలంలో అన్నిగ్రామాల నుండి టిడిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీసంఖ్యలో పాల్గొనాలని రా కదలిరా ఎన్నికల శంఖారావం విజయవంతం చేయాలని అన్నారు. ఈసమావేశంలో బి.వెంగయ్య, మన్నెపల్లి శ్రీనివాసులు, బత్తుల రమణయ్య (వెంకీ), యన్.సి. మాలకొండయ్య , షేక్ అబ్దుల్లా,కామన బోయిన వెంకటస్వామి, జి.వెంక టరామరాజు, తోటచిన్నా, తిరుపతయ్య, సంగిశెట్టి వెం కటేశ్వర్లు, పోకల మాల్యాద్రి,పాలకొల్లు వెంకటరెడ్డి, బత్తుల వెంకటాద్రి, పలువురు నాయకులు కార్యకర్త లు పాల్గొన్నారు.


మా చంద్రన్నకు
స్వాగతం.. సుస్వాగతం
బహిరంగ సభలో భాగంగా
ప్రకాశం జిల్లా,
కనిగిరి నియోజకవర్గంలో
సమరశంఖారావాన్ని
పూరించుటకు నేడు కనిగిరికి విచ్చేస్తున్న
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు
శ్రీ నారా చంద్రబాబు
నాయుడు గారికి,
తెలుగుదేశం - జనసేన పార్టీ
నాయకులకు, కార్యకర్తలకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
అతిరథ మహారథులందరికీ
మా హృదయపూర్వక
స్వాగత సుమాంజలులు....
బొల్లా నరసింహారావు
యం.పి.టి.సి. లక్ష్మీనరసాపురం
పామూరు (మం), ప్రకాశం జిల్లా


మా చంద్రన్నకు
స్వాగతం.. సుస్వాగతం
నేడు కనిగిరి నియోజకవర్గంలో
సమరశంఖారావాన్ని
పూరించుటకు కనిగిరికి విచ్చేస్తున్న
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు
శ్రీ నారా చంద్రబాబు
నాయుడు గారికి,
తెలుగుదేశం - జనసేన పార్టీ
నాయకులకు, కార్యకర్తలకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
అతిరథ మహారథులందరికీ
స్వాగతం... సుస్వాగతం...
భావితరాల భవిష్యత్తు కోసం
తెలుగుదేశం పిలుస్తోందా..రా... కదలి రా...
యారవ శ్రీనివాసులు
టి.డి.పి. మండల నాయకులు, కందులవారిపల్లి, పామూరు (మం)

## టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వినియోగదారుల హక్కుల దినోత్సవం

కందుకూరు,మేజర్‌న్యూస్: టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల వినియోగదారుల క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ వినియోగదార హక్కుల దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వినియోగదారుల వివాదాల కమిషన్ ప్రకాశం జిల్లా అధ్యక్షురాలు డి. శ్రీదేవిమాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వస్తువులను కొనేటప్పుడు తప్పకుండా బిల్లు తీసుకోవాలని, ఏదైనా వివాదం వచ్చినప్పుడు బిల్లు అతి ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని తెలియజేశారు. వినియోగదాల వివాదాల కమిషన్ సభ్యురాలు అయిన



డాక్టర్ ఎస్ ఏ సమీరా మాట్లాడుతూ, వినియోగ హక్కులు చట్టం 2019లో ఉన్న ఆరు రకాల హక్కులు గురించి మరియు వినియోగదారుల బాధ్యతల గురించి వివరించారు. ఈ వివాదాల పరిష్కారానికి కేవలం మూడు నుంచి ఆరు నెలలు మాత్రమే పడుతుందని తెలియజేశారు. వై.సుందర్రావు మాట్లాడుతూ మోసపూరితమైన వ్యాపార పద్ధతి పట్ల అందరూ జాగురూకతతో వ్యవహరించాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవి కుమార్, విద్యార్థినీ విద్యార్థులు అందరూ ఈ విషయాన్ని అవగాహన చేసుకుని నిత్యజీవితంలో సరైన పద్ధతిలో వినియోగించు కోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వినియోగదారి క్లబ్ కన్వీనర్ డాక్టర్ ఏడుకొండల నరేంద్ర,అధ్యాపకులు డాక్టర్ సిహెచ్. శ్రీనివాసరావు, డాక్టర్ సిహెచ్ శంకర్రావు, డాక్టర్ పి రాజగోపాల్, డాక్టర్ కే సుజాత, డాక్టర్ కేవి. పద్మావతి, జె .మైత్రి, షహనాజ్ బేగం తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న పంపించాడు... ఆదరించండి : మంత్రి సురేష్

**- కార్యకర్తలు, నాయకులతో కలిసిమెలిసి పనిచేస్తా**

**- కొండేపి నియోజవర్గానికి అభివృద్ధిని రూపురేఖలు మారుస్తా**



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: అసెంబ్లీ ఎన్నికలు దగ్గర నేపథ్యంలో ప్రకాశం జిల్లా కొండేపి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్తగా రాష్ట్ర పట్టణ అభివృద్ధి పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ బాబును ఇన్చార్జిగా కొండేపి నియోజకవర్గం ఇవ్వడం జరిగిందని మండల పరిషత్ అధ్యక్షురాలు బెల్లం నిర్మల సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం జరుగుమల్లిలో మొట్టమొదటిసారిగా ఈ మండలంకు నూతన వైయస్సార్ పెన్షన్ల కానుక కార్యక్రమంకు ఈ మండలము రావడం జరిగిందని మండల పరిషత్ అధ్యక్షురాలు ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఆదిమూలపు సురేష్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తనకు కొండేపి నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి బాధితులు అప్పగించినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కొండేపి నియోజకవర్గ ఆరు మండలాల ప్రజలు నాయకులు కార్యకర్తలు సహకరిస్తే తాను కొండేపి నియోజకవర్గ అభివృద్ధికి అధికారం వచ్చిన వెంటనే రూపురేఖలు మార్చి నియోజవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి ఆదిమూలపు సురేష్ బాబు పేర్కొన్నారు మండల కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ మాట్లాడుతూ 2024 నాటికి జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కొండేపి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్తగా మంత్రి ఆదిమూలపు సురేష్ బాబుకు అధిక మెజార్టీతో గెలిపించేందుకు ఈ మండలంలోని కార్యకర్తలు, నాయకులు కలిసిమెలిసి పనిచేస్తాం, పార్టీని గెలిపిస్తాం మా కొండేపి ఎమ్మెల్యే సురేష్ బాబును అధిక మెజారిటీతో గెలిపించేందుకు పట్టుదలతో కృషితో పని చేస్తామని పార్టీని గెలిపించుకుంటామని మండల కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ మంత్రి సమక్షంలో భరోసా కల్పించారు. సురేష్ బాబు మాట్లాడుతూ ఎప్పుడు కొండేపి నియోజకవర్గంలో ప్రజలకు కార్యకర్తలకు నాయకులకు అందుబాటులో ఉంటానని ప్రజల సమస్యలే పరిష్కారం చేయడం గ్రామాలు అభివృద్ధి చేయటం తన వంతు సహాయం అందిస్తానన్నారు. ఇప్పుడు కూడా అధికారం ఉందని మీకు ఏ సమస్య కావాలన్నా ప్రభుత్వం ఉన్నప్పటికీ ఆ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని జరుగుమల్లి మండల అభివృద్ధికి చేయుటకు కృషి చేస్తానన్నారు. తాను కూడా కార్యకర్తగా పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి రాత్రి పగలు తేడా లేకుండా పనిచేస్తానని మరోసారి మంత్రి సురేష్ పేర్కొన్నారు.

## బ్రాహ్మణ సాధికార సమితి జిల్లా కన్వీనర్ గా 'పొన్నలూరి'



అద్దంకి, మేజర్ న్యూస్: బ్రాహ్మణ సాధికార సమితి బాపట్ల జిల్లా కన్వీనర్ గా అద్దంకి పట్టణానికి చెందిన పొన్నలూరి కిరణ్ కుమార్ నియమితులయ్యారు. గురువారం తెదేపా రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదలైన జాబితాలో ఆరు పార్లమెంటు స్థానాలకు చెందిన సాధికార సమితి కన్వీనర్ల పేర్లను ప్రకటించారు. ఇందులో బాపట్ల జిల్లాకు సంబంధించిన సాధికార సమితి కన్వీనర్ గా అద్దంకి పట్టణానికి చెందిన కిరణ్ కుమార్ కు అవకాశం లభించింది. గతంలో బాపట్ల జిల్లా బ్రాహ్మణ కార్పొరేషన్ ఆర్గనైజర్ గా పనిచేసి ప్రస్తుతం రాష్ట్రీయ బ్రాహ్మణ ఫ్రెంట్ కన్వీనర్ గా కొనసాగుతున్నట్లు ఒక ప్రకటన ద్వారా కిరణ్ కుమార్ వెల్లడించారు.

**తెదేపా బలోపేతానికి కృషి చేస్తా....**

తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అభ్యర్థుల గెలుపుకు తన వంతు కృషి చేస్తానని పొన్నలూరి కిరణ్ కుమార్ అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తానని తనకు ఈ పదవి రావడానికి సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, రాష్ట్రీయ బ్రాహ్మణ ఫ్రెంట్ జాతీయ అధ్యక్షులు సాయినాథ శర్మ, బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్, ఈమని సూర్యనారాయణ, కుసుమ, టీవీ శ్రీరామ్ మూర్తి లకు కృతజ్ఞతలు తెలిపారు.

## చంద్రబాబు నాయుడు సభను విజయవంతం చేయండి

**- మువ్వా రంగ సాయి యాదవ్**

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కనిగిరిలో వెలుగొండ ప్రాజెక్టు సాధనప్రాంగణంలోజరిగే రా కదిలి రా ఎన్నికల శంఖారావ సభకు మండల ప్రజలు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని తెలుగు రాష్ట్ర యువత కార్యదర్శి మువ్వా రంగ సాయి యాదవ్ అన్నారు. కనిగిరి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డిఆధ్వర్యంలో జరిగే ఈ సభకు మాజీ ముఖ్యమంత్రి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారని అన్నారు. బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలి రావాలని కోరారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఉగ్ర నరసింహారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలు ఉగ్ర నరసింహారెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు.



అభివృద్ధి ప్రదాత కనిగిరి అభివృద్ధి చెందాలంటే ఉగ్ర నరసింహారెడ్డిని గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## నేడు జరిగే చంద్రబాబు సభను జయప్రదం చేయాలి : నాదెండ్ల



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: కనిగిరిలో శుక్రవారం జరిగే టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభను జయప్రదం చేయాలని దర్శి నియోజకవర్గం టిడిపి సమన్వయ కర్త నాదెండ్ల బ్రహ్మం చౌదరి కోరారు. మండలంలోని శంకరాపురంలో గురువారం కార్యకర్తలు సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వం మేనని, కార్యకర్తలు 100రోజులు కష్ట పడితే మన నాయకుడు చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ యంపిపి మందలపు వెంకటరావు, మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను, గ్రామ సర్పంచ్ కూరపాటి మహేశ్వరీ నారాయణ స్వామి, గూడూరి వెంకట రావు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## అందరికీ అందుబాటులో ఉంటా

**- సమస్యలను పరిష్కరిస్తా - మంత్రి సురేష్**

జరుగమల్లి, మేజర్‌న్యూస్: గ్రామాల ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో ఎల్లప్పుడూ ఉంటానని రాష్ట్ర పట్టణ అభివృద్ధి పూలపాలక శాఖ మంత్రివర్యులు ఆదిమూలపు సురేష్ బాబు పేర్కొన్నారు గురువారం జరుగుమల్లిలో ఎంపీపీ కార్యాలయంలో మండలంలో గ్రామ నాయకులు కార్యకర్తలను పరిచయం కార్యక్రమం మండల పరిషత్ అధ్యక్షురాలు బెల్లం నిర్మల సత్యనారాయణ ఆధ్వర్యంలో చేపట్టారు. తొలత ఈ గ్రామంలో 20 పంచాయితీలు ఉన్నాయని గ్రామాల వారీగా నాయకులను కార్యకర్తలను మంత్రి సమక్షంలో పరిచయం కార్యక్రమం చేపట్టారు. దీంతో నాయకులు కార్యకర్తలు మంత్రి వద్దకు వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియపరుస్తూ తమ గ్రామాల్లో ఉన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకు వెళ్లారు.



స్పందించిన మంత్రి మాట్లాడుతూ ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటానని సమస్యలను వీలైనంతవరకు పరిష్కారం చేస్తానని జగన్మోహన్ రెడ్డి ఆదేశం మేరకు ఈ కొండేపి నియోజకవర్గం ఇన్చార్జ్ బాధితులు తీసుకోవడం జరిగిందని కావున అభివృద్ధికి పట్టుదలతో కృషితో పని చేస్తానన్నారు ఏ చిన్న సమస్యలైనా తన దృష్టికి తీసుకురావాలని అంతేతప్ప చిన్నపాటి సమస్యల కోసం గొడవలకు పడకుండా కార్యకర్తలు, నాయకులు కలిసి మెలిసి పార్టీ కోసం పని చేద్దాం పార్టీని గెలిపించుకుందాం అని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## హనిమిరెడ్డిని కలిసిన పంచాయితీ రాజ్ అధికారులు



అద్దంకి, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అద్దంకి నియోజకవర్గ ఇన్చార్జ్ పానెం హనిమిరెడ్డిని పంచాయతీ రాజ్ అధికారులు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. సింగరకొండ రహదారులోని పార్టీ కార్యాలయం నందు ఇన్చార్జ్ అనిమిరెడ్డిని పంచాయతీ రాజ్ ఎస్ ఈ హరే రామకృష్ణ, ఏ ఈ వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వీరి వెంట పంచాయతీరాజ్ సిబ్బంది ఉన్నారు. ఈ సందర్భంగా వచ్చిన అధికారులతో గ్రామాలలో జరిగే పలు అభివృద్ధి పనులపై చర్చించారు.

## పోలేరమ్మ తల్లి క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి సురేష్

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పోలేరమ్మ తల్లి దేవస్థానం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆలయ కమిటీ చైర్మన్ సూరంపల్లి కొండయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పూలపాలక శాఖ మంత్రి ఆదిములపు సురేష్ బాబు చేతుల మీదగా క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ, కామేపల్లి వైసీపీ నాయకుడు చాగంటి కొండయ్య పాల్గొన్నారు.



## సబ్సిడీతో రెండు కార్లు అందచేసిన మంత్రి ఆదిమూలపు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: జగనన్న బడుగు వికాస్ కింద ఈ మండలంలో రెండు కారు సబ్సిడీ రాయితీ ద్వారా మంజూరైనట్టు జిల్లా పిడి వసుంధర్ రెడ్డి మంత్రి ఆదిమూలపు సురేష్ బాబుకు వివరించారు. ఈ సందర్భంగా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో వచ్చిన సందర్భంగా మంత్రిచే



జగనన్న బడుగు వికాస్ కారు ప్రారంభించారు అంతేకాకుండా పీఎంఈజీసి కింద 20 మంది పాడి పశువుల డైరీ కొరకు యూనిట్ మంజూరు చేసినట్టు వెలుగు ఏపిఎం ఎం.భాగ్యలక్ష్మి తెలిపారు. తీసుకున్న రుణాలను బ్యాంకులో సకాలంలో చెల్లించి బ్యాంకు అభివృద్ధికి తోడ్పడాలని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండేపి ఏసి సమేత వెలుగు సీసీలు పాల్గొన్నారు.

# బిజెపి పాలనలో మరింత దుర్భరంగా మైనార్టీల బతుకులు

## ఇన్సాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ అప్సర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: బిజెపి పాలనలో దేశంలోని మైనార్టీ వర్గాల జీవితాలు మరింత దుర్భరంగా మారాయని ఇన్సాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్‌అప్సర్ ధ్వజమెత్తారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో ఇన్సాఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఇన్సాఫ్ జిల్లా నాయకులు ఎస్డి సర్దార్ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అప్సర్ ఈసందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మైనార్టీల పట్ల చిన్నచూపు చూస్తుందన్నారు.

గతంలో మైనార్టీల విద్యకు రూ.160 కోట్లు కేటాయిస్తే ఈ ఏడాది మాత్రం కేవలం రూ.10కోట్లు కేటాయించి తన వివక్షను బహిర్గతం చేసిందన్నారు. అంతేకాకుండా వక్ఫ్ బోర్డును రద్దు చేస్తానని ప్రకటనలు గుప్పిస్తుందన్నారు. ఈ ప్రకటనలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గో సంరక్షణ దళాల పేరుతో నిత్యం ముస్లిం మైనార్టీల పైన దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. కేంద్రం బాటలోనే రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం కూడా అడుగులు వేస్తుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాల్లో ఒక్కటి అమలు చేయలేదన్నారు. ఇస్లామిక్ బ్యాంకును ఏర్పాటు చేయలేదన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఒక పథకం ప్రకారం ముస్లిం మైనార్టీలపై దాడులు చేస్తుందన్నారు. అలాగే రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం కూడా ముస్లింలకు తీరని ద్రోహం చేసిందన్నారు. ఇచ్చిన ఒక హామీని అమలు చేయలేదన్నారు. రంజాన్ తోఫా వంటి పథకాలను రద్దు చేసింది అన్నారు. రానున్న ఎన్నికలలో కేంద్రంలోని బిజెపిని, రాష్ట్రంలోని వైసిపిని బంగాళాఖాతంలో నెట్టాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ జిల్లా నాయకులు సయ్యద్ యాసిన్, సలార్, యస్.డి మౌలాలి, తదితరులు పాల్గొన్నారు.

# 16వ రోజుకు చేరిన సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె



ఒంగోలు, మేజర్‌న్యూస్ : సమగ్ర శిక్ష అన్ని విభాగాల ఉద్యోగుల నిరవధిక సమ్మె 16వరోజు అధ్యక్షులు హరి బాబు ఆధ్వర్యంలో జరిగింది. గురువారం నిరసనలో భాగంగా కుటుంబ సభ్యులతో నిరసనలు తెలిపారు. స్టేట్ ప్రాజెక్ట్ అధికారి వారు మూడవ తేదీన వెబ్ ఎక్స్ మీటింగ్ పెట్టి కేజీబీవీ మహిళలను వారి మనోభావాలు దెబ్బ తినే విధంగా మాట్లాడారు. సమ్మెలో పాల్గొనే వాళ్ళని టెర్మినేషన్ చేసేసేయమని మొట్టమొదటగా ఏ జిల్లా వారైతే టెర్మినేషన్ చేస్తారో వాళ్ళకి ప్రశంస పత్రాలు ఇస్తామని అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కేజీబీవీ మహిళలను అవమానకరంగా అసహ్యంగా మాట్లాడినందుకు నిరసనగా అన్ని జిల్లాల్లో సమగ్ర శిక్ష ఉద్యోగులందరూ ముక్తకంఠంతో మహిళలకు జరిగిన అవమానాన్ని రాష్ట్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ జరిగిన అవమానంగా భావించి స్టేట్ ప్రాజెక్ట్ అధికారి తను అన్న మాటలన్నీ కూడా వెనక్కి తీసుకోవాలని కేజీబీవీ మహిళలకు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని ప్రకాశం జిల్లా జేఏసీ డిమాండ్ చేసింది.

# ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

## పింఛన్ పంపిణీలో అద్దంకి వైసిపి ఇంచార్జి పానెం హనిమిరెడ్డి







బల్లికురవ మేజర్‌న్యూస్: ప్రజల అభ్యున్నతికి, రాష్ట్ర పురోభివృద్ధికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కృషి చేస్తుందని అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇంఛార్జి పానెం హనిమిరెడ్డి పేర్కొన్నారు. బల్లికురవ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో లబ్ధిదారులకు హనిమిరెడ్డి ఆద్వర్యంలో గురువారం పించన్లు పంపిణీ చేశారు.మండల పరిధిలోని అర్హత కలిగిన లబ్ధిదారులకు కొత్త పించన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పానెం హనిమిరెడ్డి మాట్లాడుతూ గతంలో కంటే రెట్టింపు స్థాయిలో పించన్లు ఇస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రజల కోసమే పనిచేస్తుందని పేద, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయానికి ప్రతిపక్షాలు గండికొట్టే ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. నవరత్నాల ద్వారా ప్రజలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రజా మన్ననలు పొందుతున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అందరూ మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి బాల సుబ్రహ్మణ్యం, ఎంపిడిఓ ఎల్.బ్రహ్మయ్య, తాహసిల్దార్, ఎంపిపి బడుగు శ్రీలక్ష్మి, జడ్పీటీసీ చింతల అంజలి, మండల నాయకులు గుర్రం రంగారావు, కట్టా సుధాకర్, ఏల్చూరి రవీంద్ర, శ్రీనువలి, శంకర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, యమ్.అశోక్, పలస నాగేశ్వరరావు, హరిబాబు, జూపల్లి రాఘవరావు, ధూళిపాళ్ల రామయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నమూనా ప్రశ్నపత్రాలతో ఉత్తమ ఫలితాలు

– హెచ్‌యం ఖాదరున్నిసాబేగం –



సి.ఎస్.పురం,మేజర్‌న్యూస్:10వతరగతి విద్యార్థులకు యుటిఎఫ్ అధ్వర్యంలో అందజేస్తున్న నమూనా ప్రశ్నపత్రాలతో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నిసాబేగం అన్నారు. గురువారం సిఎస్‌పురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి విద్యార్థులకు నమూనా ప్రశ్నపత్రాలు అందజేశారు.ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ దాతల సహకారంతో విద్యార్థులకు ముందస్తుగా సుల భతరంగా పరీక్షలలో మంచిఫలితాలు సాధించడానికి నమూనా ప్రశ్నపత్రాలు ప్రచురించి అందజేయడం అభినందనీయమని విద్యార్థులు బాగా చదువుకుని మంచి ప్రతిభ కనబరచి ఉత్తమఫలితాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, యుటిఎఫ్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జన్‌మన్‌పై చెంచు గిరిజనులకు అవగాహన



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చెటర్లోపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చిలగచర్లగూడెం చెరువుగూడెం తబంధం బావి చిలగచర్ల బొడ్డురు మల్లికార్జునపురం, చింతల గ్రామపంచాయతీ పరిధిలోని చిన్నారుట్ల తుమ్మలబైలు, చింతల పెద్దాచామ పెద్దారుట్ల చెంచు గూడెంలలో పీఎం జన్మన్ కార్యక్రమంపై చెంచులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. గూడెంలోని అన్ని సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ పి.అంజనీ కుమార్, ఉపాధి హామీ సాంకేతిక సహాయకులు షేక్ లాల్ అహ్మద్, ఏపీఓ వినయ్ కుమార్, పంచాయతి సెక్రటరీ అర్జున్‌సింగ్, వెలుగు కోఆర్డినేటర్ మోహన్ రావు, జూనియర్ సాంకేతిక సహాయకులు, చెంచు గూడెం చెంచులు పాల్గొన్నారు.

# నిరాశ్రయుడికి అంత్యక్రియలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో ఎక్కడినుండి వచ్చారో అయినవారు ఆదరించే వారు లేక ఎన్నో ఇబ్బందులు దాటుకొని గిద్దలూరుకు వచ్చి రిక్షా తొక్కుకుంటూ జీవనం సాగిస్తూ ఉండేవాడు కొద్ది రోజులుగా ఆరోగ్యం బాగాలేక, వయసు మీద పడడంతో రిక్షా తొక్కలేని పరిస్థితిలో ఇబ్బందులు పడుతుండేవాడు కొద్ది రోజులు వేరే అనాధాశ్రమాలకు వెళ్లి అక్కడ ఉండలేక వెనక్కి వచ్చారని సగిలేటి దగ్గర నంద్యాల రోడ్‌లో ఉన్న అక్కడి ప్రజలు తెలిపారు. నిన్నటి సాయంత్రం నీరసంగా ఉండి నాద్యాల్ రోడ్ లో పడిపోతే పోలీసుల సహాయంతో 108 ద్వారా పిఆర్ కాలనీలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించడం జరిగినది రాత్రి 8 గంటల తర్వాత చికిత్స పొందుతూ మరణించారని వైద్యులు నిర్ధారించారన్నారు. అయినవారు లేక అనాధగా ఆసుపత్రిలో మరణించాల్సిన పరిస్థితి వచ్చింది.నా అనే వారు లేక రాత్రి నుండి బుధవారం ఒంటిగంట వరకు మార్చురి లోనే శవాన్ని ఉంచాల్సి వచ్చింది. అనాథ శవం ఆసుపత్రిలో ఉందని బుధవారం ఉదయం పోలీస్ హెడ్ కానిస్టేబుల్ కే వి రమణారెడ్డి ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘసేవకులకు తెలుపగా మున్సిపాలిటీ వారిని వెంట తీసుకొని వెళ్లి శవాన్ని తీసుకొచ్చి పిఆర్ కాలనీ దగ్గర ఉన్న స్మశాన వాటికలో బూడుపు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్ఆర్ సేవా సంస్థ వ్యవస్థాపకులు మణికంత, తిరుమల టింబర్ డిపో యజమాని షేక్ షబ్బీర్, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దత్తాత్రేయ ఆచారి, ఓబయ్య, గురయ్య, కోటి, పాస్టర్ జయరాజు, పవన్ తదితరులు పాల్గొన్నారు



# హజరత్ గూడెం పంచాయతీలో జగనన్న పెన్షన్ పంపిణీ



కంభం, మేజర్‌న్యూస్: జగనన్న పెన్షన్ కానుక కార్యక్రమంలో భాగంగా హజరత్ గూడెం గ్రామంలో పెన్షన్ పంపిణీ చేశారు. గతంలో రూ.2750లు వచ్చే పెన్షన్ కొత్త సంవత్సరం కానుకగా జగనన్న అవ్వ తాతలకు కోసం రూ.3వేలకు పెంచడం జరిగింది. అవ్వ తాత అయినా ఎవరి మీద భారం కాకూడదు ఆనీ పెన్షన్‌ని పెంచడం జరిగింది. ఇందులో భాగంగా గూడెం సర్పంచ్ మహబూబ్ పీరా మాట్లాడుతూ ప్రతి బడుగు బలహీన వర్గాలకు జగనన్న ఎంతో అండగా ఉంటున్నాడని రాబోయే ఎన్నికల్లో మళ్లీ మనమందరం కలిసి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని ఆయన చేసిన ప్రతి మంచి పని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ డిష్ బాబు, వైసీపీ నాయకులు జి.నారాయణ, అధికారులు, గ్రామ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# 24వ రోజుకు చేరిన అంగన్వాడీలు సమ్మె

మద్దిపాడు, మేజర్‌న్యూస్: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం 24వ రోజుకు చేరుకుంది. మండల కేంద్రమైన మద్దిపాడు లోని దీక్షా శిబిరం వద్ద అంగన్వాడీలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. తమ సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా వెనక్కి తగ్గమని చెప్పారు. సమ్మెలో సిఐటియు నాయకులు ఆంజనేయులు, ఆదిలక్ష్మి, అంగన్వాడీలు ధనలక్ష్మి, జయప్రద, రజిని, అధిక సంఖ్యలో అంగన్వాడీలు హాజరయ్యారు.

# అక్రమ మద్యం విక్రయదారుల అరెస్ట్



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని దేశాయ్ పేట పంచాయతి అయోధ్య నగర్‌లో అక్రమంగా మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్నరన్న పక్క సమాచారంతో గురువారం వేటపాలెం ఎస్ఐ జి.సురేష్ సిబ్బందితో దాడి నిర్వహించి ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ జి.సురేష్ మాట్లడుతూ నిబందనలకు విరుద్ధంగా, అక్రమంగా మద్యం విక్రయిస్తున్న మేడ అంజమ్మ(46) నుండి 80 క్వార్టర్ బాటిల్స్, కామంచి నాగరాజు (50) నుండి 16 క్వార్టర్ బాటిల్స్ మొత్తం 96 క్వార్టర్ బాటిల్స్ స్వాధీనపరచుకొని, ఇరువురిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ముద్దాయిలపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

## జగన్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో తిరుగుబాటు

### ప్రకాశం నుండే ఎన్నికల సమర శంఖారావం పూరించనున్న చంద్రబాబు

### ప్రకాశం టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: జగన్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని, ఇక జగన్ ప్రభుత్వం ఇంటికేనని తెలుగుదేశం పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ అన్నారు. ప్రకాశం జిల్లా కనిగిరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలను ఎదుర్కొనే ధైర్యం లేక వైఎస్ఆర్సీపీకి ఎమ్మెల్యేలు, ఎంపీలు గుడ్ బై చెప్తున్నారన్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార పార్టీ ఎమ్మెల్యేలు వైసీపీకి గుడ్ బై చెప్తున్నారు. ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకుని రాజీనామాలు చేస్తున్నారు. వైసీపీలోని చాలా మంది ఎంపీలు తమ రాజకీయ భవితవ్యం ఎలా ఉంటుందో వారికే అర్థం కావడం లేదని, జగన్ రెడ్డిని నమ్ముకుంటే రాజకీయ భవిష్యత్తు అంధకారమే అని భావించి పార్టీ మారుతున్నారని నూకసాని అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏపీ అభివృద్ధి పదేళ్ల వెనక్కి నెట్టబడిందని, దీంతో ప్రజల నుంచి వస్తున్న నిరసన జ్వాలలకు ఆహుతి కాకముందే వైసీపీకి గుడ్ బై చెప్పి ఇతర పార్టీలకు ఎమ్మెల్యేలు మారుతున్నారని నూకసాని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ చెప్పుకునేందుకు ఒక్క అభివృద్ధి పని చేయకపోవడం కారణంగా ప్రజలు తమకు ఓట్లు వేయరని వారు ప్రజలను భయపెడుతున్నారని నూకసాని ధ్వజమెత్తారు.

**పశ్చిమ ప్రకాశం వాసుల ఆశలు నెరవేర్చడమే తెదేపా లక్ష్యం**

రాబోయే ఎన్నికలకు తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉందని, అందులో భాగంగానే కనిగిరిలో జనవరి 5 శుక్రవారం సాయంత్రం 4 గంటలకు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు "తెలుగుదేశం పిలుస్తోంది రా... కదలిరా" పేరుతో ఎన్నికల శంఖారావాన్ని పూరించనున్నారని నూకసాని తెలిపారు. ప్రతి పార్లమెంట్ పరిధిలోను తెలుగుదేశం పిలుస్తోంది రా కదలిరా సభలు జరుగుతాయని, గతంలో ప్రకాశం జిల్లాలో తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించిన కారణంగా ఎన్నికల సమర శంఖం చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లాలోనే పూరిస్తారని నూకసాని తెలిపారు. పశ్చిమ ప్రకాశం వాసుల ఆశలు, కలలు నెరవేర్చడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యంగా పెట్టుకుందని మార్కాపురంను ప్రత్యేక జిల్లాగా చేయడం, కనిగిరిలో ట్రిబుల్ ఐటీ నిర్మాణం, వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయడం నిమ్జ్ నిర్మాణం వంటి ప్రకాశం జిల్లా వాసుల కలలు నెరవేర్చడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని నూకసాని తెలిపారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని దాన్ని ఎవరు ఆపలేరని డాక్టర్ నూకసాని బాలాజీ ఆశాభావం వ్యక్తం చేశారు.

# జగన్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

### తెదేపా సర్కార్‌లోనే మున్సిపల్ కార్మికుల సమస్యలకు పరిష్కారం - పారిశుద్ధ్య కార్మికుల ఆందోళనకు దామచర్ల మద్దతు



ఒంగోలు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నారు. డిమాండ్ల సాధనకై మున్సిపల్ కార్మికుల చేస్తున్న సమ్మె గురువారం 10వ రోజుకు చేరింది. ఆందోళనలో భాగంగా ఒంగోలు నగరపాలక సంస్థ వద్ద మున్సిపల్ కార్మికులు పారలు దండాలు పెడుతూ నిరసన తెలియజేశారు. సమ్మెకు మద్దతు పలికిన దామచర్ల మాట్లాడారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలల్లో రాష్ట్ర ప్రజలపై ధరల భారం చెత్త పన్ను భారం కరెంటు మీద విపరీతంగా భారాలను మోపిందన్నారు. ఇసుక మట్టి సాహస సంపదను ఏదీ వదల కుండా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం దోపిడీ చేస్తుందన్నారు. ఈఈ సైకో పోవాలని ఇంకా మరో మూడు నెలల్లో మన అధికారంలోకి రావడం జరిగిందన్నారు. వచ్చిన వెంటనే మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చీకటి శ్రీనివాసరావు, సిఐటియు నగర్ ఉపాధ్యక్షులు తంబి శ్రీనివాసులు, యూనియన్ జిల్లా కార్యదర్శి కే.శ్రీనివాసరావు, బాలకృష్ణ, టీ. విజయమ్మ, కే.సామ్రాజ్యం, నగర కార్యదర్శి యుకుమారి, కే.గోపి, ఎం.లక్ష్మీకాంతం, జి. నరసింహ, కే. వెంకటేశ్వర్లు, ఆర్. శ్రీనివాసరావు, బి.దివ్య, టిడిపి కార్పొరేటర్లు దాసర్ల రమణయ్య, రవితేజ, టిడిపి మహిళా నాయకులు, మున్సిపల్ కార్మికులు, పాల్గొన్నారు.

# చంద్రబాబు బహిరంగ సభకు కదిలిరా....

### అత్యధిక సంఖ్యలో పార్టీ క్యాడర్ తరలిరావాలి

### 'ఎన్నికల సమర శంఖారావ' సభను విజయవంతం చేయాలి

### టిడిపి యువ నేత, ప్రముఖ పారిశ్రామికవేత్త యారవ శ్రీనివాసులు పిలుపు

### పడమర కట్టకింద పల్లిలో టిడిపి బృందం విస్తృత పర్యటన



పామూరు, మేజర్‌న్యూస్: నేడు కనిగిరిలో జరిగే చంద్రబాబు నాయుడు బహిరంగ సభను విజయవంతం చేయాలని టిడిపి యువ నేత, ప్రముఖ పారిశ్రామికవేత్త యారవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఇన్‌చార్జ్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అదేశాలతో యారవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పడమర కట్టకింద పల్లిలో టిడిపి ముఖ్య నేతలు పర్యటించారు. పట్టణంలో వెలిగొండ సాధన ప్రాంగణంలో రా, కదలిరా నినాదాలతో సమరశంఖారావం బాబు 'బహిరంగ సభకు' వేలాదిగా ప్రజలు తరలిరావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ పర్యటనలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి మండల పరిశీలకులు జాంబపురం రమణారెడ్డి, పామూరు మండల టిడిపి అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, రాష్ట్ర టిడిపి నాయకులు అడుసుమల్లి ప్రభాకరరావు, యమ్.పి.టి.సి సభ్యులు బొల్లా నరసింహారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు గట్ల కొండారెడ్డి, టిడిపి నాయకులు యారవ శ్రీను, యస్.డి అమీర్ బాబు, ఇర్రి కోటిరెడ్డి, గోళ్ళ వీరబాబు, తిరివీధి చంద్ర, కావేరి రసూల్, కాకర్ల ప్రసాద్, గుంటక శివరమయ్యా, గడ్డి వెంకటేశ్వర్లు, ఆరేతోటి వెంకటేశ్వర్లు, డికాల జయనందం, దావీదు, సతీశ్ పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల ఉద్యమానికి అండగా ఉంటాం

### - 24వ రోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె

### - సంఘీభావం తెలిపిన టిడిపి రాష్ట్ర అంగన్‌వాడీ డ్వాక్రా సాధికార సంస్థ అధ్యక్షురాలు ఆచంట సునీత



ఒంగోలు, మేజర్‌న్యూస్ : అంగన్‌వాడీల ఉద్యోమానికి అండగా ఉంటామని టిడిపి రాష్ట్ర అంగన్‌వాడీ డ్వాక్రా సాధికార సంస్థ అధ్యక్షురాలు ఆచంట సునీత అన్నారు. అంగన్వాడి వర్కర్స్ రాష్ట్రవ్యాప్తంగా నిరవదిక సమ్మె 24 రోజు భాగంగా ప్రకాశం జిల్లా కలెక్టర్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. స్థానిక ప్రకాశం జిల్లా కలెక్టరేట్ వద్ద అంగనవాడి ఒంగోలు అర్బన్ ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరవదిక 24 రోజుల్లో భాగంగా నిరసన ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి యూనియన్ జిల్లా నాయకులు కె. హెమేమా అధ్యక్షత వహించారు. ఆచంట సునీత అంగన్‌వాడీల ఉద్యమానికి మద్దతు తెలియజేశారు, అనంతరం మాట్లాడారు. యూనియన్ జిల్లా కార్యదర్శి ఈదర అన్నపూర్ణ, తెలుగు మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు మోజేటి సునీత మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి ఐసిడిఎస్‌సి సంస్థకు బడ్జెట్ నిధులు తగ్గించడం అనేది దుర్మార్గమని అన్నారు. ఈరోజు బడుగు ,బలహీన వర్గాల తల్లులు, బాలింతలు, పిల్లలు గర్భవతులు పౌష్టి ఆహార అందించడంలో సేవా కార్యక్రమాల్లో నిర్వహించడంలో ప్రజలకు అందుబాటులో ఉంటున్న అంగన్వాడి కార్యకర్తలు కీలక పాత్ర పోషిస్తున్నారు. వారి జీవించడానికి కనీస వేతనాలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణతో ఉన్నారు. గత 24 రోజుల నుండి రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ మహిళలు రోడ్ల మీదకు వచ్చి న్యాయమని డిమాండ్ పరిష్కరించాలని కోరుతుంటే దున్నపోతు మీద వాన పడినట్లు వ్యవహరిస్తున్నారు. ఈ విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ డ్వాక్రా ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షురాలు ఉప్పలపాటి నాగేంద్రం, సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి తంగిరాల మహేష్, ఉపాధ్యక్షులు ఎస్‌డి హుస్సేన్ యూనియన్ నాయకులు కే శ్రీదేవి, పద్మ శేషమ్మ, మౌలిక, రాజేశ్వరి గౌస్య ,కోటేశ్వరి, నాగేంద్రం పాల్గొన్నారు.

## ఉగ్ర సమక్షంలో టిడిపిలో భారీ చేరికలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అరివేముల గ్రామం ఎస్సీపాలెంకు చెందిన ఇరవైఅయిదు కుటుంబాలు గురువారం మండల తెలుగుదేశం అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య అధ్వర్యంలో గ్రామకమిటీ అధ్యక్షుడు జక్కం వెంకటేశ్వరరెడ్డి, బూతుకన్వీనర్ చోడా తిరుపతిరెడ్డి నేతృత్వంలో మాజీఎమ్మెల్యే, నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సమక్షంలో వైసీపీ నుండి తెలుగుదేశంలో చేరారు.

గురువారం కనిగిరి అమరావతి గ్రౌండ్స్ నందు డాక్టర్ ఉగ్ర టిడిపిలో చేరినవారికి టిడిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ తెలుగుదేశం అధినేత మాజీముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంపై రాష్ట్రప్రజలు నమ్మకంతో రాష్ట్రనాయకుల నుండి వచ్చిన జిల్లా, మండల, గ్రామస్థాయి నాయకులు తెలుగుదేశంలో చేరుతున్నారని రాష్ట్రంలో టిడిపి జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని టిడిపిలో ప్రతిఒక్కరికి గుర్తింపు ఉంటున్నదని మరింత కష్టపడి పార్టీని అభివృద్ధిచేసి భారీమెజారిటీ సాధించడానికి కృషిచేయాలని పార్టీలో చేరినవారికి సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉగ్ర, మండల టిడిపి అధ్యక్షుడు బి.వెంగయ్య, ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, యన్.సి.మాలకొండయ్య, చెరుకుపల్లి వెంకటరెడ్డి, సయ్యద్ రహిమాన్,కుర్రా వెలుగొండయ్య, హాలీ,కాశయ్య, పార్టీలో చేరినవారు హనుక్, చిట్టి, సురేష్, ప్రవీణ్, ఐజాక్, అఖిల్, ధనరాజ్, యేసుప్రభు, ప్రసన్న,నాని,ఆనంద్, యేఱ్రా, యిర్మియా, చరణ్ తదితరులు ఉన్నారు.



## చదువుల తల్లి సావిత్రిబాయి పూలే



దర్శి, మేజర్‌న్యూస్: కస్తూర్బా గాంధీ విద్యాలయంలో భారతదేశ మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సావిత్రిబాయి 193వ జయంతి సభ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు వెంకటేశ్వర అధ్యక్షతన సభ జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సబ్‌జైలర్ వెంకట రమణ మాట్లాడుతూ తన భర్త సహాయంతో విద్య నేర్పిన ఏకైక మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు చదువులతల్లి సావిత్రిబాయి పూలే అని ఆయన కొనియాడారు.ఆమె 1831 సంవత్సరం కాలంలో మహారాష్ట్ర సతారాలో జన్మించిందని ఆయన గుర్తు చేశారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత సేన దర్శి నియోజకవర్గ అధ్యక్షులు జి.ప్రేమ్ కుమార్, డిబిఆర్సి దర్శి నియోజకవర్గ కన్వీనర్ కే నాగమణి, ప్రకృతి వైద్య నిపుణులు వైవి రెడ్డి, అనంతరం కస్తూర్బా గాంధీ ప్రిన్సిపాల్‌ని ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు.



## చంద్రబాబు సభకు భారీగా
# తరలిరావాలి: ఎమ్మెల్యే గొట్టిపాటి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: కనిగిరి పట్టణంలో శుక్రవారం జరిగే టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభకు గిద్దలూరు నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో తరలిరావాలని గిద్దలూరు టీడీపీ శ్రేణులకు అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు. గిద్దలూరు - నంద్యాల రోడ్డులోని లక్ష్మి డెయిరీ మిల్క్ ప్రాంగణంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిధిగా గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పిలుస్తుంది రా కదలి రా... కార్యక్రమంలో భాగంగా ప్రకాశం జిల్లా, కనిగిరి నుంచే ఎన్నికల శంఖారావం పూరించనున్నారన్నారు. రాష్ట్రంలో అవినీతి, అరాచక పాలన చేస్తున్న జగన్ సర్కార్ పతనం మొదలయ్యిందని, రేపు జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, పార్లమెంట్ నాయకులు, బీసీ నాయకులు, కాపు నాయకులు, ఎస్సి నాయకులు, మైనార్టీ నాయకులు, మరియు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.






# కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థుల ఎన్ఎస్ఎస్ శిబిరం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరిబాబురావు వ్యవసాయ కళాశాల నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల ఆధ్వర్యంలో జాతీయ సేవాపథకం కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న శిబిరాన్ని కోవిలంపాడు సచివాలయం వద్ద గురువారం కళాశాల డీన్ డాక్టర్ పి. వీరన్నగౌడ్, సర్పంచ్ షేక్ ఖాదరబీబుజ్జి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నాలుగవ సంవత్సరం వ్యవసాయ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు విశ్వవిద్యాలయం ఆదేశాలమేరకు వ్యవసాయ కళాశాల అధ్వర్యంలో జాతీయ సేవాపథకం కింద వారంరోజులపాటు గ్రామానికి రైతులకు సంభంధించిన పలు కార్యక్రమాలు చేపడతారని అందులో భాగంగా మెడికల్ క్యాంప్, పశు వైద్యశిబిరం, స్వచ్ఛ భారత్, పారిశుద్ధ్యం, పాఠశాలలకు రంగుల అలంకరణ, రైతులకు కూరగాయల విత్తనాలు పంపిణీ తదితర కార్యక్రమాలు చేపడతారని





గ్రామస్థులు రైతులు వ్యవసాయ విద్యార్థులు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు సద్వినియోగ పరచుకోవాలని అదేవిధంగా మారుమూల ప్రాంతంలో వ్యవసాయ ఉద్యానవన కళాశాలకు స్థాపించి ఆధునిక సాంకేతిక వసతులు కల్పించి విద్యాభివృద్ధికి కృషిచేస్తున్న విద్యాసంస్థల యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు వ్యవసాయ విద్యార్థులు కష్టపడిచదివి ఉన్నతస్థాయిలో రాణించి కళాశాలకు అధ్యాపకులకు యాజమాన్యానికి మంచిపేరు తీసుకురావాలని అన్నారు. కార్యక్రమాన్ని కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ జనార్ధన్ అధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం విద్యార్థులు తయారుచేసిన వర్మీకంపోస్టు, ఆర్గానిక్ ఎరువులు పలువురికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ పి. వీరన్నగౌడ్, సర్పంచ్ ఖాదరబీబుజ్జి, అసిస్టెంట్ ప్రొఫెసర్ జనార్ధన్, అధ్యాపక సిబ్బంది, విద్యాసంస్థల సిబ్బంది,గ్రామపెద్దలు గోను చంద్రశేఖరరెడ్డి బ్రదర్స్, కొట్టే శ్రీనివాసులు, రుసుం నాగూర్, భూమిరెడ్డి సూర్యనారాయణ, గ్రామస్థులు, సచివాలయం సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# చంద్రబాబు సభకు భారీగా తరలిరావాలి : గొట్టిపాటి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: 5వ తేది సాయంత్రం కనిగిరి పట్టణంలో జరిగే టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభకు గిద్దలూరు నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో తరలిరావాలని గిద్దలూరు టీడీపీ శ్రేణులకు అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ గారు పిలుపునిచ్చారు. గిద్దలూరు-నంద్యాల రోడ్డులోని లక్ష్మి డైరీ మిల్క్ ప్రాంగణంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిధిగా గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పిలుస్తుంది రా కదలి రా.. కార్యక్రమంలో భాగంగా ప్రకాశం జిల్లా, కనిగిరి నుంచే ఎన్నికల శంఖారావం పూరించనున్నారన్నారు. రాష్ట్రంలో అవినీతి, అరాచక పాలన చేస్తున్న జగన్ సర్కార్ పతనం మొదలయ్యిందని, రేపు జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, పార్లమెంట్ నాయకులు, బీసీ నాయకులు, కాపు నాయకులు, ఎస్సి నాయకులు, మైనార్టీ నాయకులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు శిక్షణ, ప్రేరణ తరగతులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని విట్టా సుబ్బరత్న కళ్యాణ మండపంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గిద్దలూరు నియోజకవర్గంలోని 6 మండలాల్లోని బీసి హాస్టలల్లో చదువుతున్న విద్యార్థులకు శిక్షణ, ప్రేరణ తరగతులను జబ్బార్ అధ్యక్షతన నిర్వహించబడ్డాయి. అనుభవజ్ఞులైన, నైపుణ్యత గల ఉపాధ్యాయుల చేత 10వ తరగతి పరీక్షలకు సంబంధించిన మెలకువలు, సులభతరంగా పరీక్షలు ఎలా రాయాలో, ప్రశ్నలకు సమాధానం రాసే పద్ధతులను, అంశాలు ఎలా చదవాలో తదితర విషయాలను, విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయించారు. ఈ కార్యక్రమంలో హిందీ సబ్జెక్టుకు డాక్టర్ మొర్రి పిచ్చయ్య, గణితం సబ్జెక్టుకు జయ భారతి, ఇంగ్లీష్ సబ్జెక్ట్ కు సుబ్రమణ్యం, విజయ రాజు, సైన్స్ సబ్జెక్టుకు జనార్ధన్‌లు విద్యార్థులకు విషయం పట్ల పూర్తి అవగాహనను, ప్రేరణ తరగతులు చెప్పారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డన్లు మురళి, హరిప్రసాద్, ప్రసాద్, రోజా, బాబురావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ మొర్రి పిచ్చయ్యను సన్మానించారు.



# కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

దర్శి, మేజర్‌న్యూస్: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దర్శి నగర పంచాయతీ కార్యాలయం వద్ద మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు చేస్తున్న సమ్మె గురువారము రెండో రోజుకు చేరుకుంది. పారిశుద్ధ కార్మికులందరూ పనులకు డుమ్మా కొట్టి నగర పంచాయతీ కార్యాలయం వద్ద ధర్నాలో కూర్చున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎఐటియుసి నాయకులు జూపల్లి కోటేశ్వరరావు, కోటంచెట్టి హనుమంతరావు, మాట్లాడుతూ పట్టణాలు సుందరవనంగా ఉండాలంటే పారిశుద్ధ కార్మికులే ముఖ్య కారణమని అన్నారు. పారిశుద్ధ కార్మికులు లేకపోతే పట్టణాలు అద్వానంగా తయారై ప్రజలు రోగాలు పడే అవకాశం ఉందన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చాలీసాలనీ వేతనాలతో పరిశుద్ధ కార్మికులు జీవిస్తున్నారని సమాన పనికి సమాన వేతనముఇవ్వాలని పేర్కొన్నారు. సుమారు 25, 30 సంవత్సరాల నుంచి పని చేస్తున్నారని దీనికి ఎలాంటి పర్మినెంట్ లేదని వీరందరినీ పర్మినెంట్ చేయాలని వారు కోరారు. వీరికి కనీస వసతులు కల్పించాలని, మహిళా కార్మికులకు ఐదు రోజులు వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలని, వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. వెంటనే స్పందించి పారిశుద్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వారు అన్నారు. ఈ ధర్నా కార్యక్రమానికి సిఐటియు నాయకులు తాండవ రంగారావు తన మద్దతును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో దర్శి నగర పంచాయతీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఇ.పుల్లయ్య, కార్యదర్శి ఈ ప్రభాకర్ జి.దావీదు, ఈ.పెద్ద పుల్లయ్య, జి.మరియమ్మ, ఈ.చిన్న లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# 24వ రోజు కొనసాగిన అంగన్వాడీల సమ్మె

గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న నిర్వర్తిక సమ్మె 24వ రోజు కొనసాగింది. సమ్మెను విరమించి 5వ తేదీ లోపల విధులకు చేరాలని విధులకు చేరకపోతే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని విడుదల చేసిన మెమో కాపీని అంగన్వాడీ వర్కర్లు స్థానిక శిబిరం దగ్గర దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకురాలు డి.స్వర్ణ, ఏ.మున్నా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సమస్యను పరిష్కరించకుండా ఇలా బెదిరింపులకు దిగితే ఉద్యమాన్ని ఇంకా ఉధృతం చేస్తామని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని అడుగుతున్నామే తప్ప ఏ ఒక్క డిమాండ్ అదనంగా చేర్చలేదని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు అమలు చేయాలని రిటైర్డ్ అయిన తర్వాత పెన్షన్ ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని ప్రభుత్వ డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ సమస్యలు పరిష్కరించకుండా సమ్మె విరమించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు విజయలక్ష్మి, మల్లీశ్వరి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# 10వ రోజు కొనసాగిన మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మె

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మున్సిపల్ కార్మికుల డిమాండ్లు నెరవేర్చాలని చేస్తున్న సమ్మె 10వ రోజు గిద్దలూరు నగర పంచాయతీలో కొనసాగింది సమ్మె సందర్భంగా కార్మికులు వంటా వార్పు చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జి.నాగయ్య, ఎం.మురళి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు గత పది రోజుల నుంచి సమ్మె చేస్తుంటే సమస్యలు పరిష్కరించకుండా బెదిరింపులకు దిగుతున్నారని అన్నారు. ఎన్ని బెదిరింపులు బెదిరించిన సమ్మె విరమించేది లేదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎన్నికల అప్పుడు మున్సిపల్ కార్మికులకు అనేక రకాలు హామీలు ఇచ్చారని ఆ హామీలు నెరవేర్చాలని అన్నారు. మురికి మలినాలు ఎవరు ఎత్తరని మీకు ఎంత ఇచ్చిన మీ రుణం తీర్చుకోలేమని అన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఈరోజు మా సమస్యలు పరిష్కరించకుండా మాపై బెదిరింపులకు దిగడం సరైనది కాదని అన్నారు. సమస్య పరిష్కారమయ్యేంత వరకు సమ్మె కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు పి.రవి, డి.వెంకటయ్య, కె.రోజమ్మ, ఐ.చంటయ్య, జి.పుష్పరాజ్, రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని కొత్తపల్లిలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. పాఠశాల హెచ్.యం.కిరణ్ కుమారి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ బట్టు రామారావు అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ యం మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ట్యాబ్‌లను సక్రమంగా వినియోగించుకొని, ఆయా సబ్జెక్టులందు విషయ జ్ఞానాన్ని పెంపొందించు కోవాలని కోరారు. గ్రామ సర్పంచ్ రామారావు మాట్లాడుచూ ప్రభుత్వం విద్యకు ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తుందని, దీనిని విద్యార్థులు వినియోగించుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో యం.పి.టి.సి సుబ్బారెడ్డి, ఎస్.యం.సి చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణా రావు, జనార్ధన రెడ్డి, ఇమ్మానుయేలు, తిరుపతి రావు, కోటేశ్వరరావు, మాలకొండయ్య, రంగయ్య, సీతా మహాలక్ష్మి, రెడ్డి నాయక్‌లు పాల్గొన్నారు.



# చింతమనేనికి గరికపాటి శుభాకాంక్షలు

దర్శి, మేజర్‌న్యూస్: దెందులూరు మాజీ ఎమెల్యే చింతమనేని ప్రభాకర్‌ను దర్శి జనసేన నాయకులు గరికపాటి వెంకట్ కలిశారు. ఆయనను కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లో చింతమనేని నివాసనికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. దర్శిలో టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి గెలవడం ఖాయం అని ప్రభాకర్ అన్నారు. నియోజకవర్గంలోని కార్యకర్తలు ఐకమత్యంతో పని చేసి విజయం సాధించేందుకు కృషి చేయాలని ప్రభాకర్ కోరినట్లు జనసేన కార్యకర్తలు తెలిపారు.



# ఆరు రకాల వన సమ్మేళనమే 'నాగసూరి నక్షత్రవనం'

అద్దంకి, మేజర్ న్యూస్: ఆరు రకాల వన సమ్మేళనమే నాగసూరి నక్షత్ర వనం అని జిల్లా అటవీశాఖాధికారి ఎల్ భీమయ్య నామ్ రహదారి నుండి వేలమూరిపాడు వెళ్లే రహదారిలో తండ్రి ఆంజనేయులు స్మారకార్థం కుమారుడు శివప్రసాద్ నక్షత్ర వనం ఏర్పాటు జరిగింది. స్థానిక ఎంపీడీవో దేవసేన కుమారి తో పాటు జిల్లా అటవీ శాఖ అధికారి ఎల్ భీమయ్య ట్రీ ఫౌండేషన్ ఇండియా జిల్లా సమన్వయకర్త చంద్రారెడ్డి గురువారం సాయంత్రం ఈ వనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారి మాట్లాడుతూ నాగసూరి నక్షత్ర వనంలో ఆరు రకాల వనాలైనా నక్షత్రవనం రాశివనం నవగ్రహ వనం వినాయక పత్రివనం శివపంచాయతన సప్తఋషి వనం లో ఉండాల్సినటువంటి అన్ని రకాల మొక్కలను ఇక్కడ పెంచుతున్నట్టు తెలిపారు. అంతరించిపోతున్న జాతి మొక్కలను కూడా వనంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హిందూ ధర్మం ప్రకారం రాశులు నక్షత్రాలకు సంబంధించిన మొక్కలను నాటడం జరిగిందని, మొక్కలు దగ్గర ఆ మొక్క పేరుని సూచిస్తూ బోర్డులు ఏర్పాటు చేయడంతో ఎంతో ఆహ్లా దకరంగా ఉందన్నారు. ఎంపీడీవో దేవసేన కుమారి మాట్లాడుతూ చాలా అరుదైన మొక్కలను నాగసూరి వనంలో చూస్తు న్నామన్నారు. నక్షత్రానికి అనుసంధానమైన మొక్కలను ఎక్కడ చూడొచ్చని తెలిపారు. నిర్వాహకులు నాగ సూరి శివప్రసాద్ మాట్లాడుతూ తన తండ్రి స్మారకర్థం నక్షత్రంవనం ఏర్పాటు చేశానన్నారు. జిల్లా అటవీశాఖ అధికారి ఎల్ భీమయ్య మరియు జిల్లా సమన్వయకర్త చంద్రారెడ్డి సహకారంతో రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో గల వివిధ రకాల ఔషధ మొక్కలను సమీకరించడంతో వనం అభివృద్ధి సాధ్యపడిందన్నారు.



# నేడు టిడిపిలో చేరనున్న ఉన్నం నళినీదేవి

- వైకాపా ఆరాచకపాలనపై టిడిపి యుద్ధంలో భాగస్వామిని అయ్యేందుకు చేరిక
- కందుకూరులో అభివృద్ధిశూన్యం
- టిక్కెటు ఎవరికి ఇచ్చినా వారితో కలిసి పనిచేసి కందుకూరులో టిడిపిని గెలిపిస్తాను



కందుకూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని అరాచకపాలనపై తెలుగుదేశంపార్టీ యుద్ధంచేస్తుందని ఆ యుద్ధంలో తానుభాగస్వామిగా రాష్ట్రం, కందుకూరు ప్రజలకు సేవలను అందించాలనే ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు ఉన్నం నళినీదేవి పేర్కొన్నారు. గురువారం తన నివాసంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈనెల 5వ తేదిన కనిగిరిలో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సమక్షంలో తెలుగుదేవంపార్టీలో చేరనున్నట్లు ఆమె తెలిపారు. ఈ మేరకు బిజేపి అన్ని పదవులకు ప్రాధమిక సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అదిష్టానం తనకు ఉన్న రాజకీయ అనుభవాన్ని ఏ మేరకు వినియోగించుకున్న ఆ మేరకు సేవలను అందించి రాష్ట్ర భవిష్యత్తు కోసం నిరంతరం ప్రజల్లో ఉండి సేవలను అందిస్తామన్నారు. 2019లో ఈరాష్ట్రానికి గ్రహణం పట్టిందని ఆ గ్రహణం ఐదేళ్లు రాష్ట్రాన్ని జలగలా రక్తాన్ని పీల్చినిర్వీర్యం చేసిందన్నారు. రాష్ట్రంలో ఐదేళ్లలో అభివృద్ధి, ఉపాధి, భద్రత లేదన్నారు. కేవలం అరాచకాలు, అవినీతి, మాదకద్రవ్యాలు, గంజాయి, మత్తు, మధ్యం ఇవే రాష్ట్రం సాధించినపురోగతి అని విమర్శించారు. దేశంలో ప్రతిరాష్ట్రం అభివృద్ధిచెందుతుంటే ఆంద్రరాష్ట్రం తిరోగమనంలోఉందన్నారు. తన రాజకీయ సమర్ధత, రాజకీయ అనుభవాన్ని టిడిపితో తన ప్రయాణంలో రాష్ట్రానికి, కందుకూరుకు వినియోగించాలని వారికి ఉపయోగపడాలని ప్రజలకు మంచి చేయాలని టిడిపిలోచేరుతున్నామన్నారు. కందుకూరులో అభివృద్ధిశూన్యంగా ఉందన్నారు. ఎలాంటి అభివృద్ధి కందుకూరులో లేదన్నారు.టిడిపి రాష్ట్రంలో జరుగుతున్న వైకాపా అరాచకంపై యుద్ధం చేస్తుందన్నారు. తానుకూడా టిడిపి అభివృద్ధి, టిడిపి గెలుపుకోసం కృషి చేస్తానని తెలిపారు. పదవులు రాజకీయనాయకులు ముఖ్యమైనా తెలుగుదేశంపార్టీకిలోకి వస్తుంది కందుకూరులో టిడిపి జెండా ఎగరవేయాలనే ధృడనిచ్ఛయంతో వచ్చాను. టిక్కెట్ ఎవరికి ఇస్తారనేది అధిష్టానం నిర్ణయం ఎవరికి టిక్కెటు ఇచ్చిన వారితో తాను కలసి పనిచేసి కందుకూరులో తెలుగుదేశంపార్టీ జెండా ఎగురవేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.



## జయహో బిసి సభలో కందుకూరు నాయకులు

కందుకూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా రానున్న 2 నెలల పాటూ నిర్వహించనున్న జయహో బిసి కార్యక్రమం విజయవంతం చేయుటకు బిసి నాయకుల తో మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో కందుకూరు నుండి రాష్ట్ర బిసి సెల్ కార్యనిర్వహక కార్యదర్శి చిలకపాటి మధు బాబు, పట్టణ బిసి సెల్ ఉపాధ్యక్షులు గుమ్మా శివ, నియోజకవర్గ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ షరీఫ్, బిసి నాయకులు నందికనుమల లక్ష్మణ్, పాలేపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగ విద్యార్థుల మధ్య ఇంటూరి నాగేశ్వరరావు కుమారుడి పుట్టినరోజు వేడుకలు

కందుకూరు,మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు చిన్న కుమారుడు ఇంటూరి సందీప్ తన పుట్టినరోజు వేడుకలను దివ్యాంగ విద్యార్థుల మధ్య గురువారం జరుపుకున్నారు. కందుకూరు పట్టణంలోని కోవూరు రోడ్డులోగల స్వర్ణ స్వయంకృషి మానసిక దివ్యాంగుల పాఠశాలలో, విద్యార్థులతో కలిసి సందీప్ కేకు కట్ చేసి, విద్యార్థులకు భోజన వసతి ఏర్పాటు చేసి వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఇంటూరి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రా....కదలిరా సభను విజయవంతం చేయాలి: ఇంటూరినాగేశ్వరరావు



కందుకూరు, మేజర్‌న్యూస్: కనిగిరిలో జరగబోయే నారా చంద్రబాబు నాయుడు రా..కదలిరా బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని టిడిపి కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు , ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి కోరారు. టిడిపి కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులతో మీడియా సమావేశం నిర్వహించారు. ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి దుర్మార్గపు, చేతగాని పరిపాలనకు ముగింపు పలకాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ నాలుగున్నర ఏళ్లలో ఎప్పుడూ చూడని విధ్వంసం జరిగిందని, సైకోని ప్రజలు భరించే పరిస్థితులు లేవన్నారు. కేవలం వెనుకబడిన వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలను వ్యూహాత్మకంగా తప్పిస్తూ, మరోవైపు నా ఎస్సీలు, నా బీసీలు అంటూ కొత్త నాటకాలు ఆడుతున్నారని నాగేశ్వరరావు విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి పాలనను అంతం చేయడానికి పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు రా.. కదలిరా పేరుతో నిర్వహించే బహిరంగ సభ శుక్రవారం సాయంత్రం 4 గంటలకు కనిగిరిలో జరుగుతుందని చెప్పారు. కందుకూరు నియోజకవర్గం నుంచి పదివేల మందికి పైగా బహిరంగ సభకు తరలి వెళ్లేందుకు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. విజయరామిరెడ్డి మాట్లాడుతూ ఈసారి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. చంద్రబాబు నాయుడుగారి పై రాష్ట్ర ప్రజలు సంపూర్ణ విశ్వాసంతో ఉన్నారని అన్నారు. ఈ సమావేశంలో కందుకూరు పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీల అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వేముల గోపాలరావు, నార్నే రోశయ్య, మాదాల లక్ష్మీ నరసింహం, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు నాదెళ్ల వెంకట సుబ్బారావు, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, తదితరులు పాల్గొన్నారు.

## భూమి హక్కుల యాజమాన్యచట్టాన్ని రద్దుచేయాలి

**- ఇంటూరి నాగేశ్వరరావును కలిసిన న్యాయవాదులు**

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరులోని పలువురు న్యాయవాదులు గురువారం కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావును కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూమి హక్కుల యాజమాన్య చట్టం వల్ల ప్రజలకు అనేక ఇబ్బందులు కలిగే



అవకాశం ఉందని, ఆ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ తో నాగేశ్వరరావును కలిసి మద్దతు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆస్తులపై పూర్తి అధికారం ప్రభుత్వానికి ఉండేలా కొత్తగా చట్టం తెచ్చారని, ఇది సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని పేర్కొన్నారు. దీనివల్ల రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగిపోయి, ప్రజల ఆస్తులకు భద్రత లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆస్తులకు సంబంధించిన వివాదాలను స్థానిక కోర్టులు, రెవిన్యూ కోర్టుల ద్వారా ఇప్పటిదాకా పరిష్కరించుకుంటున్నారని చెప్పారు. అయితే ఇప్పుడు ఆస్తులు, భద్రత విషయాన్ని న్యాయస్థానాల పరిధి నుంచి తొలగించి, రాష్ట్ర ప్రభుత్వానికి కట్టబెట్టేలా చట్టం తెచ్చారని విమర్శించారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, చట్టాన్ని రద్దు చేసేలా తమకు మద్దతు ఇవ్వాలని న్యాయవాదులు ఇంటూరి నాగేశ్వరరావును కోరారు. నాగేశ్వరరావు బదులిస్తూ, చట్టం విషయాన్ని తమ పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి రాష్ట్రం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.మల్లికార్జునరావు, సెక్రెటరీ ఎస్.పవన్ కుమార్, న్యాయవాదులు బెజవాడ కృష్ణయ్య, వలేటి శ్రీధర్ నాయుడు, చిడిపోతు హరికృష్ణ, బి.వి మురళీకృష్ణ, కే. మల్లికార్జునరావు, బి. వెంకటేశ్వర్లు, పి.సంపత్ కుమార్, పి.రాఘవేంద్రరావు, ఎస్.కె షంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సభ ఏర్పాట్లను పరిశీలించిన కోటపాటి జనార్థన్‌రావు



కందుకూరు,మేజర్‌న్యూస్: తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు రా..కదలిరా కార్యక్రమానికి కనిగిరికి రానుండటంతో ఆయన సభ ఏర్పాట్లను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో కలిసి తెలుగుదేశం పార్టీ నాయకులు కోటపాటి జనార్థనరావు పరిశీలించారు. చంద్రబాబు నాయుడు సభను విజయవంతం చేసేలా తెలుగుదేశం పార్టీకి చెందినప్రతి కార్యకర్త కార్యక్రమానికి తరలిరావాలని కోటపాటి జనార్ధన్‌రావు పిలుపునిచ్చారు.



## ఎమ్మెల్యే మానుగుంట మహిధరరెడ్డిని కలిసిన సెక్రటరీ ఉచ్చులూరి రవీంద్ర

కందుకూరు, మేజర్‌న్యూస్: వైయస్సార్ సిపి పార్టీ కందుకూరు పట్టణ సెక్రటరీగా ఆది ఆంధ్ర కాలనీ నివాసి ఉచ్చులూరి రవీంద్ర ను నియమించినందుకు ఎమ్మెల్యేమానుగుంట మహిధరరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ పదవికి వన్నె తెచ్చే విధంగా పని చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆది ఆంధ్ర కాలనీ వైయస్సార్ సిపి నాయకులు గడ్డం.విజయకుమార్ ఉచ్చులూరి రమేష్ సూరపోగు రాజశేఖర్ గంధం సన్నీ తొండల ఆదాము రొడ్డా.సుదర్శనం ఎండ్లూరి నాగరాజు పేమల మోహన్, పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్, రాష్ట్ర యువజన కార్యదర్శి గణేషం గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## చంద్రబాబు సభకు ముండ్లమూరు నుంచి కార్యకర్తలను సన్నద్ధం చేసిన ఇంటూరి రాజేష్

కందుకూరు, మేజర్‌న్యూస్: ఈనెల 5వ తేదీ కనిగిరిలో టిడిపిజాతీయ



అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు రాబోయే ఎన్నికలకు సమర శంఖారావం పూరించనున్న నేపథ్యంలో జరిగే బహిరంగ సభకు సంబంధించి దర్శి నియోజకవర్గం ముండ్లమూరు మండలం నుంచి జన సమీకరణ పై అక్కడి నాయకులతో నెల్లూరు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ సమీక్షించారు. మండలం నుంచి భారీగా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో టిడిపి గెలుపు చారిత్రక అవసరం అన్నారు. సభకు తరలి వచ్చే వారికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామం నుంచి వాహనాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జగన్ అరాచక పాలనకు కనిగిరి సభ నాంది కాబోతుందని రాజేష్ తెలిపారు. ఎన్నికల వరకు ప్రతి కార్యకర్త పట్టుదలతో పని చేయాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ గెలిస్తేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.


మా చంద్రన్నకు
స్వాగతం.. సుస్వాగతం
2024 ఎన్నికలలో భాగంగా రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు గారు
చేపట్టిన పార్లమెంటరీ నియోజకవర్గాల
బహిరంగ సభలో భాగంగా మొదటి బహిరంగ సభ
ప్రకాశం జిల్లా, కనిగిరి నియోజకవర్గంలో సమరశంఖారావాన్ని
పూరించుటకు నేడు కనిగిరికి విచ్చేస్తున్న
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి,
తెలుగుదేశం - జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అతిరథ మహారథులందరికీ
మా హృదయపూర్వక స్వాగత సుమాంజలలు....
మీ...
వేమూరి రామయ్య
మండల పార్టీ అధ్యక్షులు, పీ.సీ. పల్లి
వేమూరి లక్ష్మయ్య
టి.డి.పి. నాయకులు, పీ.సీ. పల్లి
హోటల్ సితార వేలైడేస్, ఎఎస్ సిద్ధార్థ రెసిడెన్సి,
ద్వారకా రెసిడెన్సి, స్వాగత్ రెసిడెన్సి, కాకినాడ

## పేస్‌లో రక్తదాన శిబిరం

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రభుత్వ జనరల్ హాస్పటల్ ఒంగోలు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోత్సాహంతో 100కి పైగా విద్యార్థినీ విద్యార్థులు రక్తదానం చేశారు. కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ రక్తదానం ఇతరుల ప్రాణాన్ని కాపాడుతుందని, విద్యార్థినీ విద్యార్థులను, ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.జివికె మూర్తి, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డా.ఆర్.వీరాంజనేయులు, ఎఓయం రమణ బాబు, మద్దిశెట్టి కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.యం.మల్లిఖార్జున రావు, బి.సురేష్ బాబు ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారన్నారు.



## పట్టాభిరామస్వామి ఆలయ ప్రతిష్ఠ సందర్భంగా ప్రత్యేక పూజలు

– పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న సామంతపూడి కుటుంబ సభ్యులు

పొదిలి,మేజర్‌న్యూస్: స్థానిక విరాట్ నగర్‌లో నిర్మించిన శ్రీ సీతా సమేత పట్టాభిరామస్వామి ఆలయ ప్రతిష్ట సందర్భంగా గురువారం తోర్ణ అలంకరనణ, గణపతిపూజ, పుణ్యావచనం,సర్వబద్ధ మండల పూజ,గణపతి హోమం నిర్వహించారు .ఆయా కార్యక్రమాల్లో సామండపూడి కుటుంబ సభ్యులు సామంతపూడి నాగేశ్వరరావు, లలితకుమారి, సమంతపూడి మణికంత, దుర్గాభవాణి, వెంకట నాగవర్ధన్‌లు పాల్గొన్నారు.పట్టాభిరామస్వామి ఆలయ నిర్మణానికిరూ.2 లక్షలు,ద్వజస్థంభం ఏర్పాటుకు రూ.4 లక్షల విరాళం అందించిన సామంతపూడి కుటుంబ సభ్యులను పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఆయా కార్యక్రమాల్లో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వినుకొండ శ్యామల,యద్దనపూడి వీరబ్రహ్మం ,ఈదుమూడి కోటయ్య,స్టూడియో బ్రహ్మం,లక్ష్మీనారాయణ,కళ్యాణ్,రాచర్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్ఐ వెంకట సైదులు

పొదిలి,మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికల దృష్ట్యా పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను గురువారం ఎస్ఐ వెంకట సైదులు పరిశీలించారు.పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల, మండల పరిషత్ కార్యాలయం, తదితర ప్రదేశాలను పరిశీలించి ఆయా కేంద్రాలు పోలింగ్‌కు అనూకలంగా ఉన్నాయో,లేదో చూశారు.ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ షేక్ ఖాదర్‌బాష,సిబ్బంది ఉన్నారు.



## పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన చినారికట్ల స్వాములు

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: పంచాయతీరాజ్‌శాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని గురువారం శ్రీపురంలో ంపిపి మోరబోయిన



మురళీకృష్ణయాదవ్‌తో పాటు మండలంలోని చినారికట్ల గ్రామానికి చెందిన స్వాములు కలిశారు.ఈ సందర్భంగా శబరిమల యాత్ర అయ్యప్ప స్వామి ఆశీస్సులతో దిగ్విజయంగా సాగాలని కోరారు.

## అక్రమంగా నిల్వ ఉంచి మద్యం పట్టివేత

చీరాల రూరల్, మేజర్ న్యూస్: ఓ మహిళా అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం సీసాలను ఈపూరుపాలెం పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై జనార్ధన్ తెలిపారు. స్థానిక ఈపూరుపాలెం పోలీస్ స్టేషన్‌లో గురువారం స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలను మీడియాకు చూపుతున్న ఎస్సై జనార్ధన్ వివరాలను వెల్లడించారు. గవినవారిపాలెం గ్రామానికి చెందిన యనమల సుబ్బాయమ్మ అనే మహిళ అక్రమంగా మధ్యం సీసాలు నిల్వ ఉంచిందన్న ముందస్త సమాచారం మేరకు దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడిలో మహిళ అక్రమంగా నిల్వ ఉంచిన 15 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని ఆమెపై కేసు నమోదు చేశామని ఎస్సై జనార్ధన్ వివరించారు.



# చంద్రబాబు బహిరంగ సభను సమిష్టిగా విజయవంతం చేద్దాం

**- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రతో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి వెంకటేశ్వర్లు, తెలుగు రైతు పార్లమెంట్ అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు**





పామూరు, మేజర్‌న్యూస్: నేడు కనిగిరి పట్టణంలో కనివిని ఎరుగని విధంగా టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొనే ఎన్నికల శంఖారావం బహిరంగ సభను విజయవంతం చేసేందుకు సమిష్టిగా కృషి చేద్దామని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు, మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, తెలుగు రైతు ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు ఇష్టాగోస్టిగా మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన ప్రకాశం జిల్లాకు నారా చంద్రబాబు నాయుడు వచ్చి జిల్లా నుంచి ఎన్నికల శంఖారావాన్ని పూరించడం ప్రతి టిడిపి నాయకులకు కార్యకర్తలకు గర్వించదగిన పరిణామం అని ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి టిడిపి కార్యకర్త పార్టీ శ్రేణులు సైనికుల్లాగా క్రమశిక్షణతో పనిచేసి నేడు కనిగిరిలో జరుగు బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా సభ ప్రాంగణానికి లక్షలాది మంది ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని విధాల సహకరించేందుకు కృషి చేయాలన్నారు.

## రాబోయేది తెలుగుదేశంమే

### - మాజీ మంత్రి పుల్లారావు

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో జగన్ ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజలు చీదరించుకుంటున్నార్ని మాజీ మంత్రి పత్తి పాటి పుల్లారావు అన్నారు. దర్శిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం విస్తృత స్థాయి



సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పుల్లారావు మాట్లాడుతూ కనిగిరిలో సభకు టిడిపి శ్రేణులు భారీగా తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి నియోజకవర్గం టిడిపి నాయకులు గోరంట్ల రవికుమార్, నియోజకవర్గం పరిధిలోని మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల శంఖారావ సభను విజయవంతం చేయండి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: నేడు రాష్ట్రంలోనే మొదటి సారిగా తెలుగుదేశం పార్టీ ఎన్నికల శంఖారావసభను రా కదలిరా అనే కార్యక్రమం కనిగిరిలోని వెలుగొండ ప్రాజెక్టు సాధన ప్రాంగణంలో నిర్వహించే సభకు వేలాదిగా తరలి రావాలని హనుమంతునిపాడు మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య ప్రకటనలో తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కనిగిరి నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సభను మహానాడును తలదన్నే విధంగా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. జాతీయ నాయకులుమాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లాను ఎంచుకొని కనిగిరి ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో సభను విజయపథంలో నడిపిస్తారని మన జిల్లాకు ప్రథమ స్థానం కల్పించిన మన చంద్రబాబు నాయుడుకి రాష్ట్రంలోనే మన సభను గుర్తుగా ఇవ్వాలని కోరారు.



## సదస్సుకు హాజరైతే చర్యలు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: కాంట్రాక్టు ఉద్యోగులు జె.ఎ.సి ఆధ్వర్యంలో తలపెట్టిన ధర్నాలో పాల్గొంటే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కృష్ణయ్య హెచ్చరించారు. ధర్నా చేయటానికి ప్రభుత్వ అనుమతి లేదని, శాంతి భద్రతలు సమస్యలు వలన అనుమతి లేదని ఎస్.ఎస్.ఎ ఉద్యోగులు నోటీసులు అందచేశారు. మండల విద్యా శాఖ కార్యాలయంలో పని చేస్తున్న కోటేశ్వరరావుకు ఎస్ఐ నోటీసులు ఇచ్చారు.



## బీసీ వర్క్ షాపులో చీరాల నాయకులు

చీరాల, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన జయహో బీసీ వర్క్ షాపుకు నియోజకవర్గ నాయకులు హాజరయ్యారు. మంగళగిరి టిడిపి జాతీయ కార్యాలయంలో గురువారం నిర్వహించిన బీసీ వర్క్ షాపుకు అధిక సంఖ్యలో చీరాల నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గ ఇంచార్జి ఎంఎం కొండయ్య పిలుపు మేరకు చీరాల నుంచి మంగళగిరి టిడిపి జాతీయ కార్యా లయానికి మేమంతా హాజరయ్యామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌతారపు జనార్దన రావు, నావిక వీరభద్రయ్య, తేలప్రోలు నాగేశ్వరరావు, కోటి మోహన్, అంగిరేకుల వెంక టేశ్వరరావు, కోసూరి శ్రీనివాస్, వినుకోట జగదీష్, అవ్వారు సాంబయ్య, మస్తాన్‌రావు, బాలసుబ్రమణ్యం, పోస హరి, రావూరి శేషగిరి, దుడ్డు రూపావతి, ఎస్‌కె రజాక్ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉమెన్స్ కాలేజ్ విద్యార్థినికి స్పోర్ట్స్ ఉమెన్ అవార్డు

చీరాల, మేజర్ న్యూస్: వైఏ ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థినికి బెస్ట్ స్పోర్ట్స్ ఉమెన్ అవార్డు దక్కిందని ప్రిన్సిపాల్ సిహెచ్ రమణమ్మ తెలిపారు. స్థానిక వైఏ ప్రభుత్వ మహిళా కళాశాలలో గురువారం అవార్డు అందుకున్న వంజా చెన్న నీలను కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం అభినంధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమణమ్మ మాట్లాడుతూ ఇటీవల గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన స్పోర్ట్స్ కాంపిటీషన్‌లో మా కళాశాలకు చెందిన వంజా చెన్న నీల సిల్వర్ మెడల్‌ను, అనంతపురంలో జరిగిన స్పోర్ట్స్‌లో బెస్ట్ స్పోర్ట్స్ ఉమెన్ అవార్డును కైవసం చేసుకుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీడీ జీపీఎం నీలకుమారి, కోచ్ ఎం వేణుతో పాటు అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.



## అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

కారంచేడు, మేజర్‌న్యూస్: అంగన్‌వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాల్సిన బాధ్యత ఉందని టిడిపి నాయకులు గుర్తు చేశారు.



మండలంలోని కొడవలివారిపాలెం గ్రామంలో గురువారం అంగన్‌వాడీ కార్యకర్తలు నిరవధిక సమ్మెను కొనసాగించారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు సమ్మెకు మద్దతు తెలిపి, అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొసరాజు సురేంద్రబాబు, కొడాలి బుజ్జి చౌదరి, పూర్ణ చంద్రరావు, కొడాలి వాసు, కొడాలి ఆదినారాయణ, శృంగవరం పూర్ణచంద్రరావు, కొడాలి రామ్మోహనరావు, కుమ్మరి శ్రావణ్‌కుమార్, అంగన్‌వాడీ కార్యకర్తలు అనిత, క్రీస్తు రాజ్యం, కళ్యాణి, హఫీజ, శ్రీదేవి, జ్యోతి, శివలీల, కృష్ణ, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

## సామూహిక శ్రీదత్తాత్రేయ- అనఘాదేవి వ్రతాలు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో వేంచేసి యున్న శ్రీ సాయిబాబా మందిర,ఆలయ ఆధ్వర్యంలో అనఘాష్టమి సందర్భంగా, గురువారం సామూహిక శ్రీ దత్తాత్రేయ-అనఘాదేవి వ్రతాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.పూజలో ఆలయ కమిటీ అధ్యక్షులు తమ్మన రమేష్ బాబు-మాధవి దంప తులతో పాటు మరో 53 మంది దంపతులు పాల్గొన్నా రు.వ్రత నిర్వహణను ఆలయ అర్చకులు చావలి రాంబా బు నిర్వహించారు. సామూహిక వ్రతాలకు అవసరమైన, స్వామివారి చిత్రపటాలను కృష్ణా జిల్లా అవనిగడ్డ కు చెందిన చెన్నగిరి శ్రీరామకృష్ణారావు(రాము)-సునంద దంపతులు సమర్పించారు. మానేపల్లి సాంబశివరావు శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి వస్త్రములను సమర్పిం చగా, తమ్మన రమేష్ బాబు ప్రసాద వినియోగాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమాలను తమ్మన రమేష్ బాబు, మెంటా సాంబశివరావు,బూర్లె కిరణ్ కుమార్,బూర్లె అరుణకుమారి తదితర కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

## ప్రతి ఒక్కరూ నిరభ్యంతరంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

నగరం, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నిరభ్యంతరంగా వినియోగించుకునేందుకు అన్ని చర్యలు చేపట్టామని రేపల్లె ఆర్‌డిఓ బిఎస్‌హేలా షారోన్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పూడివాడ గ్రామంలో వున్న పోలింగ్ స్టేషన్లను ఆర్‌డిఓ షారోన్ పరిశీలించారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా వుండేందుకు తీసికోవాల్సిన చర్యలు, వసతులు ఎలావున్నాయని ఆమె తనిఖీ చేశారు. అవసరమైన చర్యలు తీసికోవాలో సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఆమె వెంట మండల తహశీల్దారు ఎం. ప్రమీల, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి షర్మిల రాకపై మెడబలిమి హర్షం

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయ వైయస్ షర్మిలమ్మ తను స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన నేపథ్యంలో వారి రాకను మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నట్టుగా ఏపిసిసి సభ్యులు ఎర్రగొండపాలెం కాంగ్రెస్ పార్టి నియోజకవర్గ ఇన్చార్జి మెడబలిమి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం నాడు స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయులు సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజానీకం ఇప్పటికీ ప్రతి ఒక్కరి గుండెల్లో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక స్థానం ఉంది తద్వారా ప్రజల్లో సైతం రాజశేఖర్ రెడ్డి కుటుంబం పైన కూడా ఏనలేని అభిమానం ఎంతో నమ్మకం ఉంది అలాంటి కుటుంబం నుంచి రాజశేఖర్ రెడ్డి తనయ వైయస్ షర్మిలమ్మ అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన నేపథ్యంలో ఎర్రగొండపాలెం కాంగ్రెస్ పార్టీ తరపున వారికి మనస్ఫూర్తిగా సాదరంగా ఆహ్వానం పలుకుతున్నామని అన్నారు.

## వైసీపీలోనే రెండు వర్గాలకు రగడ

**- పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన ఇరువర్గాలు**

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రశాంతంగా వైయస్సార్ పెన్షన్ల కానుక కార్యక్రమం జరుగుతున్న సమయంలో ఆ గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు కలిసిమెలిసి పెన్షన్లు అందించాలని ఒక వర్గం చెప్పడంతో మరో వర్గం మా గ్రామంలో వారికి మేము ఇచ్చుకుంటాం మీ సలహాలు మాకు అవసరంలేదు అంటూ మరో వర్గం ఆవేదనతో చెందడంతో రెండు వర్గాలు రగడ చోటు చేసిన సంఘటన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో జరిగింది. ఒకవైపు మంత్రి పెన్షన్ పంపిణీ కార్యక్రమం అందిస్తుంటే మరోవైపు ఇరు పార్టీలు వర్గాలు ఒకరికి ఒకరికి పడక నీకు అంత ఉంది నాకు అంత ఉంది మా గ్రామంకు నువ్వు ఎవరు చెప్పేది మా గ్రామంలో మేమే ఇచ్చుకుంటాం అనే స్థాయికి ఇరువర్గాల మధ్య రగడ చోటు చేసుకోవడంతో అది మంత్రి సమక్షంలో జరగటం దురదృష్టకరం. అయితే రాకరాక ప్రకాశం జిల్లా కొండేపి నియోజకవర్గం జరుగుమల్లి మండలం మంత్రి ఆధ్వర్యంలో జరగటం అర్థం కాలేని పరిస్థితి చోటు చేసుకున్నాయి. దీంతో ఇరువర్గాలను సింగరాయకొండ సిఐ డి.రంగనాథ్, జరుగుమల్లి, సింగరాయకొండ ఎస్సైలు వి.వెంకటేశ్వరరావు, టి.శ్రీరామ్ పోలీస్ సిబ్బందితో ఇరువర్గాలను మచి చెప్పి రగడను తగ్గించి నచ్చజెప్పి పంపించారు. దీంతో సమస్య అంతవరకు సద్దుమణిగింది గ్రామంలో రెండు వర్గాలు ఉన్నచోట ఇలా జరగటం సాధ్యమే అనుకుని మంత్రి ఇరువర్గాలకు నచ్చజెప్పి పంపించారు.

# వైసీపీ టికెట్ కోనా రఘుపతికి కేటాయిస్తే ఓటమి తప్పదు:గోవా తోటి విజయ్

పిట్టలవాని పాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల స్థానిక శాసన సభ్యులు కోనా రఘుపతికి రాబోవు ఎన్నికల్లో బాపట్ల వైసీపీ టికెట్ అధిష్టానం కేటాయిస్తే ఓటమి తప్పదు అని ప్రెస్ మీట్ ద్వారా తెలిపాము అని వైసిపి నాయకులు గోవాతోటి విజయ్ తెలిపారు. పిట్టలవానిపాలెం మండల కేంద్రములోని ఆర్%డ%బి గెస్ట్ హౌస్ లో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శాసనసభ్యులు కోన రఘుపతి దళితులను దూరం పెడుతూ ఆయన పనితీరు నచ్చకపోవడంతో ప్రతి ఒక్కరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి ఇతర పార్టీలోకి జంప్ అవుతున్నారని కర్లపాలెం మండలం జడ్పిటిసి సభ్యులు వేణుగోపాల్ రెడ్డి సైతం టిడిపి తీర్థం పుచ్చుకున్నారని అలాగే పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెంలో గడ్డం వారిపాలెం గ్రామానికి చెందిన సీనియర్ పార్టీ



నాయకులు మద్దాల డేవిడ్ సైతం టిడిపి తీర్థం పుచ్చుకున్నారని ఇలా ప్రతి ఒక్కరిని ఎమ్మెల్యే కోన రఘుపతి పార్టీ నాయకులను కార్యకర్తలను దూరం చేసుకుంటున్నారు అందువల్ల రానున్న ఎన్నికల్లో కోన రఘుపతి ఓటమి తప్పదని మేము ముందే హెచ్చరించామని తెలిపారు. దళితుల పట్ల ద్వేషం మాత్రమే కోనా రఘుపతి కి ఉంది అన్నారు. బాపట్ల నియోజకవర్గ స్థాయిలో అన్ని సామాజిక వర్గాలలో కోనా మీద వ్యతిరేకత తీవ్ర స్థాయి లో ఉంది. మేము వైసీపీ పార్టీ ని నమ్ముకున్న కార్యకర్తలం. కోనా రఘుపతి కి మరల బాపట్ల టికెట్ కేటాయిస్తే మొదటగా ఓడిపోయేది బాపట్ల. ఆయనకు కాకుండా రెడ్డి సామాజిక వర్గానికి టికెట్ ఇస్తే తప్పకుండా బాపట్ల లో వైసీపీ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నమ్ముకున్న నాయకులను నట్టేట్లో ముంచిన ఘనత కోనా కె దక్కుతుంది అన్నారు. ఇప్పటికన్న అధిష్టానం టికెట్ విషయం లో రెడ్లకు కేటాయించాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గోవా తోటి విజయ్,డేగల రవి రెడ్డి,దోమ నాగేశ్వర్ రెడ్డి,కొత్తపాలెం సర్పంచ్ మాజీ కుంచాల వీర రాఘవరెడ్డి, మారు బోయిన శ్రీనివాసరెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఆదిమూలపుకు జరుగుమల్లిలో పూల వర్షం

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: రాష్ట్ర పట్టణ అభివృద్ధి, పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ బాబుకు జరుగుమల్లికి పెన్షన్లు పంపిణీ కార్యక్రమం వస్తున్న సందర్భంగా జరుగుమల్లి వైసిపి కార్యకర్తలు ప్రజలు విద్యార్థులు స్వయం సహాయక గ్రూపు మహిళలు పూల వర్షం కురిపించారు. తొలుత జరుగుమల్లిలో ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. గజదండతో మంత్రివి స్వాగతం పలికారు విద్యార్థులు స్వయం సహాయక గ్రూపు మహిళలు పూలతో వర్షం కురిపించారు మీరు చూపిస్తున్న ఆప్యాయత అభిమానం చాలా బాగుందని విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు తీసుకుని రావాలని అక్కడున్న ఉపాధ్యాయులకు పలు సలహాలు సందేశాలు మంత్రి ఇవ్వడం జరిగింది. అనంతరం జరుగుమల్లి ఉల్లేరమ్మ ఆలయంలో ప్రత్యేక



పూజలు కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్, వావిలేటిపాడు ఎంపీటీసీ బత్తిన నాగలక్ష్మి, జరుగుమల్లి సర్పంచ్ కే.పున్నారావు, ఉప సర్పంచ్ డి.అనిల్ కుమార్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, కే.ప్రశాంత్ రెడ్డి, కె.శేషారెడ్డి, చింతల ఆదినారాయణ, కొమ్మలపాటి మధుబాబు పాల్గొన్నారు.

# పేదల ఆర్థికాభివృద్ధి కోసమే పింఛన్లను అమలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: పేదల ఆర్థికాభివృద్ధి కోసమే జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం సామాజిక పింఛన్లను అమలు జరుపుతుందని కందుకూరు నియోజక వర్గం శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి చెప్పారు. స్థానిక ఎంపీపీ కార్యాలయంలో గురు వారం జరిగిన వైయస్సార్ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బిడ్డలు పట్టించుకోని వయోజన వృద్ధులైన తల్లిదండ్రులపై జగన్మోహన్ రెడ్డికి అపారమైన ప్రేమ ఉంది.అలాగే వికలాం గులు వితంతువులను ఆదుకోవాలని తపన ఉంది. అందువలనే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సామాజిక పింఛన్ల కోసం పెద్ద మొత్తంలో ఖర్చు పెడుతుంది. పింఛన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం 23 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంది. నెలకు 1950 కోట్లు రూపాయలు ఖర్చుపెడుతుంది. గత ప్రభుత్వం పింఛన్లను నెల ఖర్చు 4వందల కోట్ల రూపాయలు మాత్రమే నని ఎమ్మెల్యే వివరించారు. సామాజిక పింఛన్లను కుదిస్తున్నారనే ప్రతిపక్షాల ఆరోపణల్లో వాస్తవం లేదు. గత ప్రభుత్వం హయాంలో ఉలవపాడు మండలంలో 6809 పింఛన్లు మాత్రమే ఉండగా ఇప్పటి



ప్రభుత్వంలో 8730 పింఛన్లు ఇస్తున్నామని ఆయన చెప్పారు. అంతేకాక ఉద్యోగాలు చేస్తున్నప్పటికీ తల్లిదండ్రులను పట్టించుకోని కుటుంబాల్లో వయోవృద్ధులను ఆదుకోవడానికి రేషన్ కార్డుల విభజన కూడా జగన్మోహన్ రెడ్డి చేస్తున్నారని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొత్తగా అర్హత పొందిన 150 మందికి పింఛన్లు పంపిణీ చేశారు. మరో 75 మందికి రెండు మూడు రోజుల్లో పంపిణీ చేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఆర్.బ్రహ్మయ్య, డి.ఎల్.డి.ఓ పద్మజ, ఎం.పీ.డి.ఓ విజయమ్మ, ఎం.పి.పి వాయిలమస్తానమ్మ, జడ్పిటిసి అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నిద్రతో అంగన్వాడీలు నిరసన 24వ రోజు

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: అంగన్వాడి ప్రాజెక్టు నందు నిదరతో గురువారంనిరసన తెలిపారు, ప్రభుత్వము ఇప్పటికైనా తెలుసుకొని దిగి వస్తుందని, దిగి రాకపోతే మేము ఎంత దూరమైనా వెళ్తామని ప్రాజెక్టు యూనియన్ నాయకురాలు అనురాధ అన్నారు. అనంతరం సిఎస్పురం మండల యుటిఎఫ్ శాఖ బృందం వచ్చి అంగన్వాడీ సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియపరిచారు. ఈ సమ్మెలో యుటిఎఫ్ సీనియర్ నాయకుడుహెచ్,వీరాంజనేయులు మాట్లాడుతూ మా ఉపాధ్యాయులు గతంలో 500 రూపాయల నుంచి జీతంతో నడుస్తూ అనేక పోరాటాలు చేస్తూ ఉన్నామని ,మాకు ఉన్నటువంటి సిపిఎస్ విధానము 2004లో రద్దు చేసిన కేంద్ర బిజెపి ప్రభుత్వం రాష్ట్రాల్లో ఉన్న ప్రభుత్వాలు కూడా అలాగనే సిపిఎస్ మీద మద్దతు తెలియపరిచాయని, సిపిఎస్ మల్ల పునరాతం చేయాలని జిపిఎస్ వద్దని మేము అనేక పోరాటాలు చేస్తుంటే ప్రభుత్వము ఉక్కు పాదం మోపి ఇబ్బంది పెడుతుందని వారన్నారు. కార్యక్రమంలో సియస్ పురం యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి వెంకట్రావు ఎస్కె పాదుషా, ఐ.కొండయ్య, జిల్లా సిఐటియు కమిటీ సభ్యులు రాయల మాలకొండయ్య, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఏ.పెద్దక్క, నారాయణమ్మ, విజయలక్ష్మి, మమత, కాశమ్మ, రమాదేవి, అరుణ, సలోమి, తిరుపతమ్మ, కవిత వీరితో పాటు వర్కర్స్ అండ్ హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.

**టంగుటూరులో...**

టంగుటూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద తమ డిమాండ్‌ల సాధన కోసం గురువారం 24వ రోజు అంగన్వాడీలు ఎండలోనే దీక్షలు కొనసాగించారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాళ్ళు బెల్లం శేషమ్మ, పి.క్రాంతి మాట్లాడుతూ గత 24 రోజుల నుండి తమ న్యాయమైన డిమాండ్ల కోసం అంగన్వాడి కార్యకర్తలు దీక్షలు చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేసి తమ డిమాండ్ సాధించుకుంటామని యూనియన్ నాయకురాళ్ళు శేషమ్మ, క్రాంతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకు రాళ్లు జి సుభాషిణి, ప్రసన్న, హేమలత, కుమారు న్నీసా, టంగుటూరు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్త పెన్షన్లు పంపిణీ

కంభం, మేజర్‌న్యూస్: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నూతన పెన్షన్ల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గతంలో కంటే ఇప్పుడు పెన్షన్ రూ.250 లు పెంచుతూ రూ.3వేలు ఇస్తున్నామన్నారు. కంభం మండలంలో 110 కొత్త పెన్షన్లు మంజూరయ్యాయి. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ అర్జీ నమోదు చేసుకున్నట్లయితే ప్రతి ఒక్కరికి పెన్షన్ మంజూరు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంభం మండల ప్రజాపరిషత్ అధికారి ప్రసాద్, కంభం గ్రామ సర్పంచ్ పల్నాటి బోడయ్య, ఉపసర్పంచ్ సయ్యద్ కాసిం, కందులాపురం సర్పంచ్ తిరుపతమ్మ, ఎంపీపీ చేగిరెడ్డి తులసమ్మ, జడ్పిటిసి కొత్తపల్లి జ్యోతి, కంభం మండల జెసిఎస్ కన్వీనర్ మున్న, కంభం మండల కో ఆప్షన్ సభ్యులు సలీం, ఎంపీటీసీలు రఫీ, ఆనంద్, ఇమ్మడి నాగరాజు, వైస్ ఎంపీపీ నాగరాజు, మండల కన్వీనర్ గొంగోటి చెన్నారెడ్డి, వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు,వైఎస్ఆర్పిపి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత

బల్లికురవ, మేజర్‌న్యూస్: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు బల్లికురవ యస్ఐ వి.వేమన తెలిపారు. గురువారం తమకు అందిన సమాచారం మేరకు దాడి నిర్వహించామన్నారు. కొణిదెన గ్రామం చెందిన షేక్ మౌలాలి వద్ద ఉన్న 9 అక్రమ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేశామన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు

దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి కైపు వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బుధవారం సంబరాలు చేసుకున్నారు. వైయస్ షర్మిల ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ పెద్దల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఆమెను ఆహ్వానిస్తూ పెద్ద ఎత్తున బాణసంచా పేల్చారు. ఈ సందర్భంగా కైపు వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ వైయస్ షర్మిల రాకను ప్రతి కార్యకర్త ఆనందంతో ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయ కులు దర్శి పట్టణ, మండలాల నాయ కులు వెంకటేశ్వర్లు, సుదర్శన్ రెడ్డి, ప్రతాపరెడ్డి, విల్సన్, జకరయ్య, జనార్ధన్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీరాముల్ రెడ్డి పాల్గొన్నారు.





# జగన్ ప్రభుత్వంపై ప్రజల్లో తిరుగుబాటు

**ప్రజాగ్రహాన్ని తట్టుకోలేక వైసీపీకి రాజీనామాలు**

**పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు గుడ్ బై**

**రా కదిలి రా ను జయప్రదం చేయండి**

**తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి**

కనిగిరి, మేజర్న్యూస్: ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న జగన్ ప్రభుత్వంపై ప్రజలనుంచి తిరుగుబాటు మొదలైందని, అసమర్థ,అరాచక రాజకీయంపై సొంత పార్టీ నేతల అసమ్మతి గళం వినిపిస్తున్నారని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆరోపించారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. వైసీపీ ప్రభుత్వం పై ఆపార్టీ ఎమ్మెల్యేలలో సైతం ఆత్మస్థైర్యం కోల్పోయార న్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో అరాచకం దౌర్జన్యం దోపిడి తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. ప్రజలంతా జగనాసుర పాలన అంతమొందించాలని దీక్షబూనారని ఆయన పేర్కొన్నారు. అరాచక ఉన్మాది పాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైంద న్నారు. ఐదేళ్లు జగన్ నమ్మి మోసపోయామని ఆయన వెంట నడిచిన ఎమ్మెల్యేలే చెప్పడం ఆయన దుష్ట పాలనకు నిదర్శనం అన్నారు. ఆయన మాటల్లో ఇలా...

## ప్రజలను ఎదుర్కొనే ధైర్యం లేక...

ప్రజలను ఎదుర్కొనే ధైర్యం లేక వైఎస్ఆర్సీపీకి ఎమ్మెల్యేలు, ఎంపీలు గుడ్ బై చెప్తున్నారని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.2024 అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార పార్టీ ఎమ్మెల్యేలు వైసీపీకి గుడ్‌బై చెప్తున్నారు. ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకుని రాజీనామాలు చేస్తున్నారు. వైసీపీలోని చాలా మంది ఎంపీలు తమ రాజకీయ భవితవ్యం ఎలా ఉంటుందో వారికే అర్థం కావడం లేదు. జగన్ రెడ్డిని నమ్ముకుంటే రాజకీయ భవిష్యత్తు అంధకారమే అని భావించి పార్టీ మారుతున్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏపీ అభివృద్ధి పదేళ్లు వెనక్కి నెట్టబడింది. దీంతో ప్రజల నుంచి వస్తున్న నిరసన జ్వాలలకు ఆహుతి కాకముందే వైసీపీకి గుడ్ బై చెప్పి ఇతర పార్టీలకు మారుతున్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ చెప్పుకునేందుకు ఒక్క అభివృద్ధి పని చేయకపోవడం కారణంగా ప్రజలు తమకు ఓట్లు వేయరని వారు ప్రజలను భయపెడుతున్నారు.

## ప్రజా సేవలో వైసిపి వైఫల్యం....

జగన్ కు ఓటమి భయం పట్టుకుంది, రాజీనామా చేసే వారిని పార్టీలో నిలిపేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారు. 2024 ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ జగన్ రెడ్డిలో అధికారం కోల్పోతాము అనే భయం పట్టుకుంది. అందుకే స్థానికంగా ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపీలను ఒక నియోజకవర్గం నుంచి మరొక నియోజకవర్గానికి మార్చుతున్నారు. ప్రజా సేవ చేయడంలో వైసీపీ పూర్తిగా వైఫల్యం చెందింది. ఈ కారణంగా వైసీపీ తన సొంత పార్టీ అభ్యర్థులను పార్టీలో కొనసాగాలని సూచిస్తోంది. మరో వైపు శక్తివంచన లేకుండా అభ్యర్థులను



మార్చుతోంది. కేవలం జగన్ తన అధికారాన్ని, స్థాయిని నిలబెట్టుకోవడానికి శాయశక్తులా ప్రయత్నిస్తున్నప్పటికీ పార్టీ భవిష్యత్తుపై సొంత పార్టీ వర్గీయులు సందిగ్ధంలో ఉన్నారు.

## ఒక్క ఛాన్స్ తో ప్రజల విశ్వాసం కోల్పోయిన జగన్

ఎమ్మెల్యే అభ్యర్థుల్లో ఓటమి భయం పట్టుకుంద న్నారు. ఇప్పటి వరకు 38 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు ప్రజలకు భయపడి సొంత సీటులో పోటీ చేసేందుకు సిద్ధంగా లేరు.

వీరంతా ప్రజలకు చేసిందేమీ లేదు. వచ్చే ఎన్నికల్లో ఓటమి ఖాయమనే భయంతో వారంతా ఉన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు ప్రజలకు సేవ చేయడంలో విఫలం కావడం, వైసీపీ వారిని నిర్దాక్షిణ్యంగా దోపిడీ చేయడం వల్ల ఇలాంటి పరిస్థితి అనివార్యమైంది. ఇప్పటికే మరో 50 మంది అభ్యర్థులు పార్టీ మారే ఆలోచనలో ఉన్నారు. వారి మీద ప్రజల్లో ఉన్న వ్యతిరేకతే ఇందుకు కారణం.

## రా కదిలి రా ను జయప్రదం...

ఈనెల ఐదున కనిగిరిలో జరిగే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపు నిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



